రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం ముత్తకూరు గ్రామంలో గురువారం రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో కలియతిరిగారు. గ్రామంలో మంజూరైన సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో వివిధ సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశంతో వాలంటీరు, సచివాలయ వ్యవస్థ ఏర్పాటుకు ముఖ్యమంత్రి జగన్ నాందిపలికారన్నారు. ఈ వ్యవస్థ ద్వారా ఆర్థిక అసమానతలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. సంక్షేమ పథకాల గురించి తెలుసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. వాలంటీరు, సచివాలయ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయడంతో ఆశించిన ఫలితాలు దక్కాయన్నారు. భవిష్యత్ మరింత అభివృద్ధి చేపట్టేందుకు ముందుకు వెళ్తామని ఆయన స్పష్టంచేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనరు చంద్ర ఓబులరెడ్డి పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు న్యాయం చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-బద్వేల్ : పట్టణంలోని గుంతపల్లి వద్ద నిర్మాణం జరుగు తున్న జగనన్న కాలనీ మరియు గత ప్రభుత్వ హయాంలో నిర్మించ బోయిన టిడ్కో గృహాలను వేరువేరుగా పరిశీలించి లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ జగన్ అన్న ఇంటి నిర్మాణానికి ముఖ్యమంత్రి ఇస్తున్న లక్ష 80 వేలు ఏమాత్రం సరిపోవడం లేదని 5 లక్షలు ఇచ్చి చరిత్రలో నిలిచి పోవాలని లేకుంటే ప్రజలు గుణపాఠం చెపుతారనీ ఆయన అన్నారు. టీడ్కో బాధితులకు న్యాయం చేయకపోతే భవిష్యత్తులో లబ్ధిదారులందరినీ కూడగట్టుకుని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఫిబ్రవరి 6న కలెక్టరేట్ పికెటింగ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి జకర య్య, ఏరియా సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, పట్టణ కార్యదర్శి బాలు, జిల్లా సమితి సభ్యులు పి.వెంకటరమణ ఏరియాకార్య వర్గ సభ్యులు పీవీ రమణ, పెంచలయ్య ఇమ్మానియేల్, పట్టణ నాయకులు సుబ్రమణ్యం నాగసుబ్బయ్య సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

బిజెపి మహిళా మోర్చా రాయలసీమ జనత ఇన్‌చార్జిగా సయ్యద్ సమీరా ఎన్నిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భారతీయ జనతా పార్టీకి గత మూడు సంవత్సరాలుగా కడప జిల్లా మైనార్టీ ప్రెసిడెంట్ గా పనిచేసిన నా సేవలను గుర్తించి భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాయల సీమ జనత ఇన్చార్జిగా నన్ను ఎన్నుకున్నందుకు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సయ్యద్ సమీరా తెలిపారు. గురువారం వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి నేను చేసిన సేవలు పార్టీ గుర్తించి నా మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి, ఆదినారాయణ రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల కిషోర్, జిల్లా అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తు న్నానన్నారు. నా మీద పెట్టిన నమ్మకాన్ని కొమ్ము చేయకుండా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి బిజెపి అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. అనంతరం కడప జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శోభాబాయ్ మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే మంచి బాధ్యతను పొందిన సయ్యద్ సమీరా అభినందనీయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గండిక్షేత్రం దేవాదాయ శాఖకు సంబంధించిన 2021-22 ఆర్థిక సంవత్సరమునకు జరిగిన ఆడిట్ రివ్యూను గురువారం జిల్లా ఆడిట్ అధికారి శ్రీమతి పి. మంజులవాణి పరిశీలించారు. రికార్డుల నిర్వహణ పట్ల ఆమె సంతృప్తిని వ్యక్తంచేశారు. ఏఏఓ ఆర్. రామచంద్రయ్య, ఆడిటర్లు ఏ.వి.సురేష్ కుమార్, పి. భారతి, డి. పవన్ కుమార్ పాల్గొన్నారు.

ఇంటి పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : నవంబర్ 24 వ తేదీన మైదుకూరు మున్సిపాలిటీ పరిధి లోని 18 వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటి పట్టాలు కావాలని అడిగిన 24 మందికి నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందించిన ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం ఇల్లులేని వారికి ఇంటి పట్టాలను అందించామన్నరు.జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణం చేపట్టే వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుంది అన్నరు సీఎం జగన్ కు, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కు ధన్యవాదాలు తెలిపిన ఇళ్ల పట్టాలు తీసుకున్న లబ్ధిదారులు.ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన సచివాలయ, వాలంటరీ వ్యవస్థ ద్వారా కేవలం 90 రోజులలో ప్రభుత్వం పరిష్కారం చూపిస్తుందన్నరు.గడప గడపగ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇళ్ల పట్టాలు కావాలని అడిగిన పేదలకు కేవలం 60 రోజులలోనే ఇళ్లపట్టాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సీఎం జగన్ ఏర్పాటు చేసిన సచివాలయ, వాలంటరీ వ్యవస్థ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, వైస్ చైర్మన్ చాపల షరీఫ్, వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురాం రెడ్డి, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనలు ఢీ వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కాశినాయన : కాశినాయన మండలం బసనపల్లి గ్రామ సమీపాన రోడ్డు ప్రమాదం జరిగింది. కోడిగుడ్లపాడుకు చెందిన పుల్లారెడ్డి (45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పొరుమామిళ్ళ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన 108 సిబ్బంది. దీనిపై నరసాపురం పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.

నీళ్లు లేవు.. రోడ్లు లేవు.. ఇళ్లు ఎలా కట్టేది!

సమస్యల వలయంలో జగనన్న కాలనీలు- సీపీఐ సంతకాల సేకరణలో యన్. వెంకట శివ..

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నీళ్లు, రోడ్లు, విద్యుత్ సదుపాయాలు కల్పించకుండా జగనన్న కాలనీలల్లో ఇల్లు కట్టుకోవాలంటూ లబ్ధిదారులపై ఒత్తిడి తేవడం సిగ్గుచేటని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ పేర్కొన్నారు. ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఇవ్వాలని, జగనన్న కాలనీలలో మౌలిక వసతులను కల్పించాలని గురువారం స్థానిక చెర్లో పల్లె లేఅవుట్ లో లబ్ధిదారుల నుండి సంతకాల సేకరణ చేపట్టారు. వైయస్సార్ హయంలో ఏర్పాటు చేసిన చెర్లోపల్లె లేఔట్ లో ఇప్పటికీ మౌలికవసతుల కొరత ఉండటం దారుణమన్నారు. నీళ్లు, రోడ్లు లేక వైయస్సార్ ఇచ్చిన ఇళ్లను సకాలంలో కట్టుకోలేక పోయిన వారందరి ఇంటి పట్టాలను ఆగమేగాలపై రద్దు చేసిన జగన్ ప్రభుత్వం ఇప్పటికీ కూడా రోడ్లు,నీళ్లు, విద్యుత్ తదితర మౌలిక సమస్యలను పట్టించుకోకపోవ డం దారుణమన్నారు. జగనన్న కాలనీలో నీటి సరఫరా లేకపోవడం వల్ల ఇంటి నిర్మాణం కన్నా ముందు సింక్ నిర్మాణం చేపడుతూ, ట్రాక్టర్ నీళ్ళ ట్యాంక్ ల ద్వారా నీళ్లను కొనుగోలు చేస్తున్నారని వివరించారు. అధికారుల ఒత్తిళ్ళతో ఆర్థిక అప్పుల భారంతో స్థానిక మౌలిక సమస్యలు ఉన్నప్పటికీ ఇంటి నిర్మాణాలు చేపడుతున్నా రన్నారు. కనీసం గ్రావెల్ రోడ్డు కూడా కాకుండా మట్టి దారులే ఉండటం దారుణమన్నారు. జగన్ ప్రభుత్వం ఇచ్చే లక్షా 80 వేల రూపాయలు ఏమాత్రం సరిపోవని, పెరిగిన ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలకను గుణంగా కనీసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. రింగ్ రోడ్డు నుండి లేఅవుట్ కాలనీలోకి తక్షణమే తారు రోడ్డు నిర్మించాలని, వీధిలో సిమెంట్ రోడ్లు నిర్మించాలని డిమాండ్ ప్రజా సమస్యలపై ప్రశ్నించనదే, పోరాటం చేయనిదే తోలు మంద ప్రభుత్వానికి జనం సమస్యలు పట్టవని ఆరోపించారు. ఫిబ్రవరి 6వ తేదీన కడప కలెక్టరేట్ వద్దకు లబ్ధిదారులందరూ తరలిరావాలని కోరారు. ప్రజా అవసరాల కోసం పాత చెర్లోపల్లి లేఔట్‌లో ఖాళీగా ఉంచిన స్థలాలు కబ్జాయినా సంబంధిత రెవెన్యూ, కార్పొరేషన్ అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి ఉద్దే మద్దిలేటి, నగర కార్యవర్గ సభ్యులు సావంత్ సుధాకర్, పగడపూల మల్లికార్జున, వడ్ల భాగ్యలక్ష్మి, గంజికుంట నాగరాజు, శివ నాగేంద్ర, సుధాకర్ స్థానిక లబ్ధిదారులు లక్ష్మీదేవి, రవి, కరిముల్లా, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో దుండగుల పంజా

వాహనాల కాల్చివేయడమే టార్గెట్- నియంత్రణలో పోలీసులు విఫలం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీపై దుండగులు పంజా విసిరారు. కనిపించిన వాహనాలను కాల్చివేతగా టార్గెట్ చేసుకున్నారు. ఇప్పటికీ సుమారు 5 లేదా 6 వాహనాలను దహనంచేశారు. వేంపల్లె పోలీస్‌స్టేషన్‌లో సిఐతో పాటు ఇద్దరు ఎస్ఐలు, నలుగురు ఏఎస్ఐలు సిబ్బంది ఉన్నారు. కానీ దుండగుల దుశ్చర్యలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు గగ్గోలుపెడుతున్నారు. వరుస వాహనాల కల్చివేతతో ప్రజలు బెంబేలెత్తుతున్నా రు. దుండగుల దుశ్చర్యలకు అంతంలేదా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు, ఇలాగైతే ఎలా బతకాలంటూ వారు వాపోతున్నారు. వరుసగా మూడు రోజుల నుంచి వాహనాలు దగ్ధమవుతున్నా పోలీసులలో చలనం రాకపోవడం దురదృష్టకరమని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఒకటో వీధిలో మంగళవారం ఒక స్కూటీ , రెండో వీధిలో బుధవారం కారు , గురువారం మేదర్ వీధిలో ఆళ్ల వెంకట నరేష్, ఆళ్ల సుధా కు చెందిన రెండు బైకులు, రాముల గుడి వద్ద సుశాంత్ కు చెందిన ఒక స్కూటికి నిప్పుపెట్టారు. పోలీసులు నైట్ గస్తీ చేస్తున్నామని చెబుతున్నా వాహనాల కాల్చితేతను నియంత్రించ లేకపోవున్నారని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. వాహనాలకు నిప్పు పెడుతూ పెండుతుండటంతో వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఎన్నాళ్లీ రావణకాష్టం అంటూ ప్రజలు నిలదీస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి దుండగుల దుశ్చర్యలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. ఆ దిశంగా పోలీస్ యంత్రాంగం స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

30న మిడ్‌డే మీల్స్ కార్మికుల సమస్యలపై ఆందోళన: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : మధ్యాహ్న భోజన పథకం పేరు జగనన్న గోరు ముద్దని మార్పు ఉన్న శ్రద్ధ విద్యార్థులకు చెల్లించే మెనూ చార్జీలు కార్మికులకు ఇచ్చే వేతనాల్లో లేకపోవడం బాధాకరంగా ఉందని వీరి సమస్యలపై జనవరి 30న కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఏఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక హోచిమిన్ భవన్ యందు మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు ప్రతి విద్యార్థికి రూ.20 చొప్పున చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న నామ మాత్రం వేతనాలు కాకుండా కార్మికులకు కనీస వేతనాలు 21 వేలు ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజన పథక వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.చాంద్ బాష మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం విషయంలో, పథకం నిర్వహణలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించిందని విమర్శించారు. నాడు-నేడు కింద మధ్యాహ్నం భోజన పథకం వంటశాలలను నిర్మించి, వంట పాత్రలు సరఫరా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి. బాదుల్లా, మధ్యాహ్న భోజన పథక వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు శారదమ్మ, ఉపాధ్యక్షు రాలు కామాక్షమ్మ, మేరీ ,సుబ్బమ్మ, సహాయ కార్యదర్శులు రియాజ్, వెంకటసుబ్బమ్మ ,రత్నమ్మ సాహిదా, హుస్సేన్ బి ,గౌసియా తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఏపీఎన్జీఓ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఏపీఎన్జీ వోస్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కే.వి. శివారెడ్డి, పలువురు ప్యానల్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన బండి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.శివారెడ్డి కడప జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి.రవికుమార్, రాష్ట్ర నూతన కార్యవర్గం, జిల్లా నాయకులకు సీఎం వైఎస్ జగన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు రావాల్సిన డిమాండ్స్, సిపియస్ రద్దు, కాంట్రాక్టు రెగ్యులర్ పెండింగ్ డి.ఏ, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, ఫేసియల్ అటెండన్స్‌పై రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ముఖ్యమంత్రితో చర్చించారన్నారు. ఈ ఉద్యోగుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి తెలిపారన్నారు.

పాడి రైతులను గుర్తించండి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండలంలోని పాడి పశువుల రైతులను గుర్తించాలని ఎంపీడీవో వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మద్దిరేవుల సచివాలయంలో వాలంటీర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని పాడి రైతులను గుర్తించి పాల ఉత్పత్తి వినియోగం గురించి రైతులకు తెలపాలన్నారు. పాడి రైతులు ఉత్పత్తి వారి అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రతి పశువుల పెంపకం పాల ఉత్పత్తి విధానం రైతులు వివరాలు సేకరించి పాల ఉత్పత్తి విధానం పాడి రైతులకు అవసరమ య్యే దాన గడ్డి, గింజలు ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తామన్నారు, పాడి రైతులను గుర్తించి వారు పేర్లు వివరాలు సేకరించాలన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శివయ్య, సర్పంచ్ చంద్రమ్మ, వాలంటీర్లు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటీలో అక్రమ నియామకాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి సొంత నియోజక వర్గంలో ఉన్న ఇడుపులపాయి ట్రిబుల్ ఐటీ లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి టెండర్లు పిలవకుండా శ్రీనివాస ఔట్సోర్సింగ్ ఏజెన్సీకి అక్రమ నియామకాలకు వైసీపీ ప్రభుత్వం అవకాశం కల్పించిందని విమర్శించారు. ఏజెన్సీ ఏర్పాటుకు ఎలాంటి టెండర్ పిలవలేదని తెలిపారు. రాష్ట్రమంతా ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆప్కాస్ క్రిందికి తీసుకువచ్చిన ప్రభుత్వం ట్రిబుల్ ఐటీలో మాత్రం శ్రీనివాస ఏజెన్సీకి ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. పాఠశాలల ఆర్జేడిగా సమర్థవంతంగా పనిచేస్తున్న వెంకట కృష్ణారెడ్డిని బదిలీ చేసి, వైసీపీకి అనుకూలంగా ఉన్న ప్రతాప్ రెడ్డిని ఇన్చార్జి ఆర్జెడిగా నియమించి అక్రమాలకు మార్గం సుగమం చేసుకున్నారని విమర్శించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన సమయంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హరి, నాయకులు మాసాపేట శివ, జనార్ధన్ పాల్గొన్నారు.

ఎస్సీ సబ్‌ప్లాన్ అమలులో ఏపీ టాపర్

విశాలాంధ్ర-పులివెందుల: ఎస్సీ సబ్‌ప్లాన్ అములులో ఆంధ్రప్రదేశ్ టాపరుగా నిలిచిపోవడం అభినందనీయమని డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిశోర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఎస్సీ సబ్‌ప్లాన్ అమలు చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్ అమలు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

విధి నిర్వహణలో మార్పులు హర్షణీయం: ప్రభుత్వ ఉద్యోగుల విధి నిర్వహణంలో మార్పులు చేయడం హర్షణీయమని డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిశోర్ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ఆ మేరకు ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం తీసుకోవడం శుభపరిణామన్నారు. ఉదయం 10నుంచి సాయంత్రం 5.30గంటల వరకు సమయం కేటాయించడం మంచిదేనన్నారు. ప్రజా సేవలు త్వరిగ గతిన పూర్తవుతాయన్నారు. ఉద్యోగుల విషయంలో ఇలాంటి మంచి నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యమంత్రి జగన్‌కు పేరు ప్రఖ్యాతులు లభిస్తాయని కిశోర్ పేర్కొన్నారు.

ప్రొద్దుటూరులో ఇదేం ఖర్మ కార్యక్రమం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులోని కృపానగర్, స్వరాజ్యనగర్‌లో 9వ రోజు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నియోజిక వర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కృపానగర్, స్వరాజ్యనగర్‌లో ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సంధర్బంగా ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ మూడున్నరేళ్ల పాలనలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు, విధ్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే,మరోవైపు నిత్యావసర ధరలను అమాంతంగా పెంచడంతో ప్రజలు ఇదేం ఖర్మ అంటూ ప్రశ్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, ఆయన బావమరిది అరాచకాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, 8వవార్డు మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పాల్గొన్నారు.

జగనన్నా గృహనిర్మాణాలపై అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని 14సచివలయం పరిధిలోని గ్రామాలలో జగనాన్న గృహాలు వేగవంతం లో అన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యంగా పనిచేస్తున్నా రని జిల్లా పీడి యాదభూషన్ రెడ్డి సిబ్బందిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సచివాలయం సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, కార్యదర్శులు, అసిస్టెంట్ ఇంజనీర్లు, హౌసింగ్ ఇన్స్ పెక్టర్‌తో పాటు వివిధ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటుచేశారు. సమావేశానికి జిల్లా పీడీ యాదభూషన్ రెడ్డి, డిప్యూటి కలెక్టర్ నరసింహులు, మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, తహసీల్దార్ రమేష్‌రెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మన జిల్లాలోనే అధికంగా వెనుకబడిన మండలంగా బ్రహ్మంగారి మఠం ఉందని, జగనన్నా పక్కా గృహాలు నిర్మాణంలో వీఆర్వోలు, సచివాలయం అసిస్టెంట్ ఇంజనీర్లు, హౌసింగ్ వర్క్ఇన్స్‌పెక్టర్ సహకరించకపోవడం, వెలుగు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కూడ సహకరించకపోవడం బాధాకరమన్నారు. ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఏఈ ప్రతాప్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, విద్యుత్‌శాఖ ఏఈ రవిశంకర్, ఈఓపీఆర్డి జాన్‌కెనడి, అధికారులు పాల్గొన్నారు.

డీలర్ లక్ష్మయ్య మృతికి యర్రపురెడ్డి నివాళులు

విశాలాంధ్ర -సుండుపల్లె : ఎగువ మాలపల్లెకు చెందిన డీలర్ లక్ష్మయ్య అనారోగ్యంతో గురువారం తెల్లవారు జామున మృతి చెందినట్లు గ్రామస్తులు తెలపడంతో రాజంపేట నియోజక వర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, డీలర్ లక్షుమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఘన నివాళులు అర్పించారు. బీసీ నాయకుడు మునిస్వామి, మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

బెడుదూరు రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జీ. ఈశ్వరయ్య

విశాలాంధ్ర- కొండాపురం: మండలంలోని బెడుదూరు కొండ వద్ద రిజర్వాయర్ నిర్మించి ఎత్తిపోతల పథకాల ద్వారా 10వేల ఎకరాల ఆయకట్టు తయారు అవుతుందని దీనివల్ల బెడుదూరు రిజర్వాయర్ నిర్మానానికి శ్రీకారం చుట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ.ఈశ్వరయ్య డిమాండ్‌చేశారు. గురువారం ఆయన ఆ ప్రాంతాన్ని పరిశీలించి ప్రాజెక్టు నిర్మాణం వల్ల కలిగే ఉపయోగాలను తెలియజేశారు. గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల మండలంలో 21గ్రామాలు మరియు వేలాది ఎకరాలు ముంపునకు గురైనప్పటికి మండలంలోని ఏ ఒక్క ఎకరాకు గండికోట ప్రాజెక్టు వల్ల ఆయకట్టు లేదని గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి ఈ ప్రాంత ప్రజలు తీసుకుపోగా అప్పట్లో బెడుదూరు వద్ద రిజర్వాయర్ నిర్మించి ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టుకు చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. ఆయన అకాల మృతితో నేటికి ఆ ప్రాజెక్టు ఒక్క అడుగు కూడ ముందుకు పడలేదని పేర్కొన్నారు. గండికోట ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటి మట్టం ఉన్నప్పటికి కనీసం ఒక ఎకరాకు కూడ నీరు వినియోగించుకోలేని దుస్థితిలో ఉన్నామని తెలియజేశారు. రాజశేఖర్ రెడ్డి కొడుకుగా ఆయన ఆశయసాధకునిగా చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బెడుదూరు వద్ద 1.5టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి ఎంవీ సుబ్బారెడ్డి, కొమ్మద్ది ఈశ్వరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగా సురేష్, సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, రైతుసంఘం మండల కార్యదర్శి జయంతు, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప జిల్లా ఎస్పీ కేకే అన్బురాజన్ గురువారం సాయంత్రం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. అనంతరం స్టేషన్ రికార్డులు మరియు పరిసరాలను పరిశీలిం చారు. సిబ్బందికి ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై పలు సూచనలు అందించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి ట్రాఫిక్ సీఐ యుగంధర్‌కు పలు సూచనలు అందించారు. తనిఖీలు నిర్వహిం చాలని అన్నారు. ప్రతి వాహణదారులు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగిఉండాలని అన్నారు. పట్టణంలో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తుషార్ డూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణ్‌కుమార్ పాల్గొన్నారు.

పీర్ల చావిడిని ప్రారంభించిన ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం నగరి గుట్ట ప్రాంతంలో నూతనంగా పునర్ నిర్మించిన పీర్ల చావిడిని గురువారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు అక్కడి సమీపంలోని రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్లు లక్ష్మిప్రసన్న, భార్గవి, వైసీపీ నాయకులు వీరారెడ్డి, పద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం సాధ్యం: ఎమ్మెల్యే సుధ

విశాలాంధ్ర-అట్లూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ అన్నారు. గురువారం మండలంలోని ఎర్రబల్లి ఎస్సీ కాలనీ, తంబలగొంది ఎస్సీకాలనీ, పీపీ సాహెబ్‌పేట తదితర గ్రామాల్లో గడపగడపకు కార్యక్రమం మాజీ జడ్పీటీసీ అందూరి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ సమస్యలు ఏవైనా ఉన్నాయనా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలలో 99శాతం పూర్తి చేశారని ప్రజలు సంక్షేమ పథకాలతో సంతోషం గా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి శాఖ అధ్యక్షులు మాధవరెడ్డి, మండల వైసీపీ నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య, తాహసీల్దార్ శ్రీవాణి, ఎంపీడీవో సుజాతమ్మ, వైసీపీ నాయకులు బ్రహ్మానందరెడ్డి, మునిరెడ్డి, గంగిరెడ్డి, అగ్రహారం నరసారెడ్డి, ఉపత్తి గంగిరెడ్డి, ఉపత్తి సుబ్బారెడ్డి, పొత్తపి నరసింహ, పెంచలయ్య, వెంకటసుబ్బారెడ్డి, గోపాల్‌రెడ్డి, శివారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ మల్లారెడ్డి, సిద్దవటం పెంచల్‌రెడ్డి, అట్లూరు డీలర్ కృష్ణారెడ్డి, చెంచులక్ష్మీ, హౌసింగ్ ఏఈ సత్యబాబు, ఎలక్ట్రికల్ ఏఈ విజయ్‌కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు భూమిపూజ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం లోని రవీంద్ర నగర్ లో బ్రిడ్జి దగ్గర ఉన్న మొదటి వీధి నందు 15వ ఆర్థిక సంఘం నిధులలో (జనరల్ ఫండ్స్) నుంచి 11 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు భూమి పూజ పనులకు డిప్యూటీ సీఎం అంజద్ భాషా, కడప నియోజకవర్గ సీనియర్ నేత మరియు రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నారపరెడ్డి సుబ్బారెడ్డి,డిప్యూటీ మేయర్ ముం తాజ్ బేగం, జమాల్ వల్లి,కమాల్ భాష,తోట కృష్ణ, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, మహిళ నాయకురాలులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

తెలుగు సాహితీ రంగానికి తరగని సంపద వేమన పద్యాలు: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సామాన్యులకు సైతం అర్థమయ్యే భాషలో తెలుగును వర్ధించిన ప్రజాకవి యోగి వేమన అని, తెలుగు సాహితీ రంగానికి ఆయన అందించిన పద్యాలు గొప్ప సంపదని జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీసీ హాలులో యోగి వేమన జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేసీ సాయి కాంత్ వర్మ తో పాటు డిఎఫ్ఓ సందీప్ రెడ్డి ,యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళల ప్రొఫెసర్ మల్లికారున రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ ఆటవెలది పద్యాల రూపంలో సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే వాడుక భాషలో అద్భుతమైన కవిత్వం అందించి సామాజిక రుగ్మతలపై, సమాజ సంస్కరణకు కృషి చేసిన గొప్ప దార్శనికుడు వేమన అని అన్నారు. అంతకుముందు యోగి వేమన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు,జేసీ సాయి కాంత్ వర్మ, ఇతర అధికారులు ఘనంగా పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, జిల్లా పర్యాటక అధికారి మల్లికారున రెడ్డి, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

మేయర్ ఆరోగ్యంతో తిరిగి రావాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా వైస్సార్సీపీ పార్లమెంట్ అధ్యక్షులు కడప నగర పాలక మేయర్ కొత్తమద్ది సురేష్ బాబుని పరామర్శించి యోగ క్షేమాలు అడిగి ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణంగా ప్రజాసేవ చేయాలని కడప మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పల్లెకొండు సంపత్ కుమార్, మహిళా నాయకురాలు చైతల్య, మాజీ కార్పొరేటర్లు మున్నా, పవర్ అల్తాఫ్‌లు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ మేయర్ సురేష్‌బాబు కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఏ సమస్య వచ్చినా పరిష్కారం చూపుతూ కార్యకర్తలకు అండగా నిలిచే నాయకులు ఆయనకు సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజా సేవలోకి వచ్చి ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని ఆ దేవుని ప్రార్ధిస్తున్నాం అని తెలిపారు.

ఎంపీ అవినాష్‌ను కలిసిన పాకాసురేష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడిగా నియమించిన పాక సురేష్ కుమార్ గురువారం పులివెందులలో కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి సత్కరించారు. ఈ సంద ర్భంగా పాక సురేష్ కుమార్ మాట్లాడుతూ కాలుష్య నియంత్ర ణ మండలి సభ్యుడిగా తనను నియమించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు తన నియామకానికి సహకరించిన కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డికి కడప ఉప ముఖ్యమంత్రి ఎస్‌బిఅంజద్ భాషకి, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి కడప నగర పాలక సంస్థ మేయర్ సురేష్ బాబులకు నాయకులు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

మేదర రవికుమార్‌కు చంద్రబాబు ప్రశంసలు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెకు చెందిన టీడీపీ ఎస్టీ సెల్ అధ్య క్షుడు మేదర రవికుమార్‌ను మాజీ సీఎం చంద్రబాబునాయుడు ప్రశంసించారు. మంగళ గిరి టీడీపీ కార్యాలయంలో చంద్రబాబును రవికుమార్ మర్యా ద పూర్వకంగా కలుసుకున్నారు. కాగా ఎన్‌టిఆర్ 27వ వర్ధం తిని పురస్కరించుకుని చంద్రబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రవికుమార్ రక్తదానం చేశారు. రవి కుమార్‌కు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సర్టిఫికెట్ అంద జేశారు.. పేద ప్రజల అభ్యున్నతి కోసం బడు గు బల హీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన నేతగా, సమాజమే దేవాల యం ప్రజలే నా దేవుళ్ళు అని లోకానికి చాటిన ఎన్‌టి రామా రావేనని చంద్రబాబు చెప్పినట్లు రవికుమార్ వెల్లడించారు.

కానిస్టేబుల్ అభ్యర్థులకు మోడల్ పరీక్ష

విశాలాంధ్ర-కడప రూరల్ : కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం పోటీపడే అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో ఉద్యోగాలు సాధించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.దస్తగిరి, నిరుద్యోగ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ సిద్దిక్‌లు అన్నారు. గురువారం కానిస్టేబుల్ మోడల్ ఎగ్జామ్‌ను ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని అందులో భాగంగా కడప నగరంలోని వెంకట సాయి, అయేషా తదితర కోచింగ్ సెంటర్స్‌లలో కానిస్టేబుల్ మోడల్ ఎగ్జామ్ మధ్యాహ్నం 2 గంటలనుండి 5 గంటల వరకు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రశ్నపత్రం పోటీ పరీక్షలల్లో నిష్ణాతులుగా వున్నా వారితో తయారు చేసామన్నా రు. అభ్యర్థులకు చాలా ఉపయోగ పడుతుందన్నారు. ఒత్తిడికి తట్టుకొని పరీక్షలను ఎలా అదిగమించాలనే అవగాహన వస్తుందన్నారు. నిరుద్యోగుల హక్కుల కోసం ఏఐవైఎఫ్ పోరాటలే కాకుండా ఇలా పరీక్షలను నిర్వహిస్తు యువతను చైతన్యవంతులను ఏఐవైఎఫ్ చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాహుల్ దేవ్, కార్యవర్గ సభ్యులు నాగేంద్ర, నగర నాయకులు ఖాదర్ భాష సుధీర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు అన్నదానం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : రాజంపేట పార్లమెంటరీ యూత్ జనరల్ సెక్రెటరీ సానుబోయిన లక్ష్మి ప్రసాద్ యాదవ్ బాస్ రిమా బర్త్ డే సందర్భంగా పోరుమామిళ్ల మండలం రామయ్య పల్లి ఎస్టీ కాలనీలో ఉన్న నిరుపేద కుటుంబాలకు శ్రీ జ్ఞాన సరస్వతిదేవి చారిటబుల్ ట్రస్ట్ జాతీయ అధ్యక్షులు యనమల శ్రీనివాస్ యాదవ్ అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంకు సహకరించిన సానుబోయిన లక్ష్మి ప్రసాద్ యాదవ్, అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ అధ్యక్షులు ప్రభాకర్ యాదవ్ కు ధన్యవాదములు తెలిపారు.. ఈ కార్యక్రమం లో సంస్థ ప్రతినిధులు గురు దర్శన్, గౌస్, నరసింహ పాల్గొన్నారు.

పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు: ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు 22న ఆదివారం నిర్వహించనున్న పోలీస్ కానిస్టేబుల్ పరిక్షలకు భద్రతా పరమైన అంశాలు ఏర్పాట్లపై కడప నగరంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీసు అధికారులు, రీజినల్ కోఆర్డినేటర్ సెంటర్స్ చీఫ్ సూపరింటెండెంట్‌లతో గురువారం జిల్లా ఎస్పీ అన్బురాజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పరీక్షలు నిర్వహించు కేంద్రాల వద్ద చెయ్యవల్సిన వివిధ ఏర్పాట్లను, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించవలసిన నియమ నిబంధనలపై అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ రిక్రూట్మెంట్ ఏపీఎస్ఎల్‌పీఆర్‌బి పరీక్షలకు కడప, ప్రొద్దుటూరు లో ఆయా కేంద్రాల వద్ద పరీక్షను పారదర్శకంగా నిర్వహించడానికి పటిష్ట భద్రత ఏర్పాట్లను నిబంధనల ప్రకారం పూర్తి చేస్తున్నామని, పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి భద్రతా, పటిష్ట బందోబస్త్ చర్యలను చేపడుతున్నామని, పోలీసు అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్లతో పకడ్బందీ చర్యలతో పాటు ఎక్కడా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.పరీక్ష వ్రాసే అభ్యర్థులందరూ సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని, పరీక్షలను శ్రద్ధగా వ్రాసి ఉత్తీర్ణులు కావాలని అకాంక్షిస్తున్నానని ఎస్పీ తెలిపారు. పరీక్షకు హాజరయ్యేవారు సెల్ ఫోన్లు, ఇతరత్రా ఎలాంటి ఎలెక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, పర్సులు అనుమతించరన్నారు. హాల్ టికెట్, బాల్ పాయింట్ పెన్ మినహా ఇతర ఎలాంటి వస్తువులు అనుమతించబడవని ఎస్.పి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త యోగివేమన - ఎస్పీ: తెలుగు సాహితీ, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు యోగి వేమన అని జిల్లా ఎస్పీఅన్బురాజన్ ఐ.పి.ఎస్ కొనియాడారు. గురువారం యోగి వేమన జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి వేమన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ 350 సంవత్సరాల క్రితమే సమాజంలోని మూఢాచారాలను నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని, యోగి వేమన మన జిల్లాకు చెందిన వ్యక్తి కావడం గర్వకారణమన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) తుషార్ డూడి, ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఏ.ఆర్ డి.ఎస్. పి బి.రమణయ్య, ఆర్.ఐ లు వీరేష్, సోమ శేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐ లు, డి.పి.ఓ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నా రు.

కెసిఆర్ ఓ పిట్టల దొర: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఓ పిట్టల దొర అని అందుకే ఖమ్మం బిఆర్ఎస్ బహిరంగ సభలో పిట్టల దొర ప్రసంగాన్ని గుర్తుకు చేశారని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఎద్దేవాచేశారు. ఆయన మాట్లాడుతూ అమ్మకు అన్నం పెట్టని ప్రభుద్దుడు పిన్నమ్మ కు బంగారు గాజులు చేయిస్తా అన్న చందంగా కేసీఆర్ వాలకం ఉందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేని కేసీఆర్ దేశ సమస్యలను పరిష్కరిస్తామనడం హాస్యాస్పదమన్నారు. గత 75 సంవత్సరాలలో దేశంలో అభివృద్ధి జరగలేదనడం అవివేకమన్నారు. వ్యవసాయిక, పారిశ్రామిక, సమాచార, ఎలక్ట్రానిక్, రవాణా, విద్యా, వైద్యా, అంతరిక్ష రంగాలలో అద్భుతమైన ప్రగతి జరిగిందంటే నెహ్రూ, శాస్త్రి, ఇందిరమ్మ, రాజీవ్, పీవీ, మన్మోహన్ సింగ్ లాంటి కాంగ్రెస్ రాజనీతిజ్ఞులు, ప్రగతిశీలురు ఇందుకు కారణమన్నారు. బిఆర్ఎస్, బిజెపి తోక పార్టీ. బిఆర్ఎస్ మరో ఏంఐఎం పార్టీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ముక్త తెలం గాణ తథ్యమన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కు సంబంధించి బిఆర్ఎస్ పార్టీ విఆర్ఎస్ (వాలంటరీ రిటైర్మెంట్ సమితి)కాక తప్పదని హెచ్చరించారు.

సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలి

విశాలాంధ్ర - వల్లూరు : మండలంలో పలు సమస్యలు అధికారులు దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తామని జెడ్పిటిసి వెంకటసుబ్బయ్య పేర్కొ న్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల ఉపాధ్యక్షుడు గంగయ్య ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అజెండా అంశాలతో పాటుగా అభివృద్ధి సంబంధించిన ప్రణాళికలను ఈ సమావేశంలో మనం చర్చించుకోవాలని ఈ సర్వసభ సమావేశం ముఖ్య ఉద్దేశమని అన్నారు. సమావేశానికి వచ్చే ముందు మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు అజెండాకు సంబంధించిన అంశాలను ఎంపీడీ వోకు అందజేయాలని సూచించారు. అనంతరం విద్యా ,ఉపాధి ,వ్యవసాయ ,గృహ తదితర శాఖ అధికారులు తమ యొక్క అజెం డా అంశాలను సభకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో జుబేదా, మండల వైసీపీ కన్వీనర్ వీరారెడ్డి ,ఈవోపీఆర్డి ప్రసాద్ ,అన్ని శాఖల అధికారులు ఎంపీటీసీలు ,సర్పంచులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అతి వేగం అత్యంత ప్రమాదకరం: డీఎస్పీ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: అతి వేగం అత్యంత ప్రమా కరమని డీఎస్పీ శ్రీనివా సులు వెల్లడించారు. స్థానిక మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టరు కార్యాలయంలో రహదారి భద్రతా వారోత్సవాలకు సంబంధించి కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యము సేవించి వాహనము నడపరాదన్నారు. డ్రైవర్లు వాహనము ఆపవలసి వచ్చినపుడు రోడ్డుకు ఎడమ వైపున ఆపాలని, రాత్రి సమయములలో తగు జాగ్రత్తలు తీసికోవాల్సి ఉందన్నారు. హైవేలపై వ్యతిరేక దిశలో ప్రయాణించుట ప్రమాదకర మన్నారు. డ్రైవర్లు, వెనుక వాహనమునకు సైడు ఇచ్చునప్పుడు తప్పనిసరిగా తన వాహనమును స్లో చేయాల్సి ఉందన్నారు. డ్రైవర్లు తమ ముందు వాహనమును ఓవర్ టేక్ చేయునప్పుడు కుడి వైపు నుండి మాత్రమే ఓవర్ టేక్ చేయాలన్నారు.. తగిన లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబం ధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎమ్‌విఐ బివి ప్రసాద్, ఆర్‌టిసి డిఎమ్ ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజ హితులు యోగివేమన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : శ్రీ పోతులూరి వీరబ్రహ్మేం ద్రస్వామి సమకాలీకు లైన యోగివేమన గొప్ప సంఘసంస్కర్త అని, సమాజ హితుడని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి కొనియాడారు. గురువారం పాఠశాల ఆవరణలో వేమన జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బాబురెడ్డి మాట్లాడుతూ సుమారు 400 ఏళ్ల క్రితమే సమాజంలోని అసమానతలను, మూఢనమ్మకాలను తన పద్యాల ద్వారా తీవ్రంగా వ్యతిరేకించిన మహనీయుడని గుర్తుచేశారు. ముఖ్యంగా కుల, మత, వర్గ వివక్షతలపై కూడా ఆయన వ్రాసిన గేయాలు నేటికీ ఆదర్శనీయమని వివరించా రు. విద్యార్థులు వేమన పద్యాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా సమాజ హితులుగా మారాలని ఆయన సూచించారు. స్థానిక మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కల్లూరు గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ వేమన తెలుగు ప్రజలకు వేలాది పద్యాలను అందించి సమాజ హితం కోసం కృషి చేసిన గొప్ప ధీరుడని కొనియా డారు. ఈ కార్యక్రమంలో ముందుగా పలువురు విద్యార్థులు వేమన పద్యాలను ఆలపించారు. వారికి మానవత సంస్థ తరపున జ్ఞాపికలు అందజేశారు. అనంత రం విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవత ప్రతినిధులు షర్ఫుద్దీన్, జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, రఘురామిరెడ్డి, రాచమల్లు రాజవర్ధన్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువులకు గండ్లుకొట్టడం దుర్మార్గం: టీడీపీ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం అలవలపాడు, నాగూ రు గ్రామాల చెరువుల కు వైసీపీ నాయకులు స్వార్థప్రయోజనాలకు కోసం గండ్లుకొట్టడం దుర్మార్గమని టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి ఆరోపించారు. వేంపల్లెలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెరువులకు గండ్లుకొట్టి చెరువులోని నీటిని వృధాగా బయటకు పంపడం నీతిమాలిన చర్య అన్నారు. ఇలాంటి దుష్టచేష్టలు ప్రజలు క్షమిం చరన్నారు. చెరువు నుంచి నాలుగు మోటర్లు పెట్టి ఉండే నీటిని మొత్తం వంక పాలు చేస్తున్నారు ఇది ఎంతవరకు సమంజసమో రైతులు కూడా ఆలోచించా లన్నారు. ఇరిగేషన్ అధికారులకు ఒకటే చెబుతున్నాము మీరు తీసుకుంటున్న ప్రతి రూపాయి జీతము ప్రజల నుంచే వచ్చేదే అలాంటి ప్రజలే ఇంత ఇబ్బంది పడుతుంటే మీకు ఎలా నిద్ర వస్తుందని ఆయన ప్రశ్నించారు. ఆ మోటర్లు బిగిం చిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షుడు ఆర్‌వి రమేష్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వీరభద్ర రవికుమార్, పాపిరెడ్డి, మహమ్మద్ షరీఫ్, దక్కా రమేష్, వేంపల్లి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక్, గంగిరెడ్డి, పూల బక్షు, టైర్ల మాబు, గిరిధర్ రెడ్డి తెలుగు యువత ప్రెసిడెంట్ మల్లికార్జున, వెంకటయ్య ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

21న అష్క్ (కన్నీళ్లు) పుస్తకావిష్కరణ సభ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : పాత్రికేయుడు షేక్ షబ్బీర్ హుసేన్ రచించిన అష్క్ పుస్తకావిష్కరణ సభ 21న శనివారం ఉదయం 10 గం"కు కడప సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు రాయలసీమ టూరిజం కల్చ రల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్థన్ రాజు గురువారం మీడియాకు తెలిపారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం అంజాద్ బాషా,విశిష్ట అతిథులుగా కేంద్ర సాహితీ అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య కేతు విశ్వనాద రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ,రచయిత షేక్ హుసేన్ సత్యాగ్ని, గౌరవ అతిథిగా మానస గ్రూప్ ఆఫ్ హెూటల్స్ ఎండి, లయన్ కే.చిన్నప రెడ్డి, ఆత్మీయ అతిధులుగా కథా రచయిత పాలగిరి విశ్వ ప్రసాద్ రెడ్డి, సీపీబ్రౌన్ గ్రంథాలయం బాధ్యులు డాక్టర్ మూల మల్లికార్జున రెడ్డి, పుస్తక సమీక్ష సాహిత్య పరిశోధకుడు డాక్టర్ తవ్వా వెంకటయ్య హాజరుకానున్నారు. సాహితీ,కళాభిమానులు అందరూ పాల్గొనాలని కోరారు.

అవినాష్‌రెడ్డి చొరవతో భూనిర్వాసితులకు ఉద్యోగాలు

విశాలాంధ్ర- పులివెందుల: కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రత్యేక చొరవతో యురేని యం ప్రాజెక్టు నందు 7 మందికి ఉద్యోగవకాశా లు కల్పించినట్లు కాలుష్య నియంత్రణ బోర్డు రాష్ట్ర డైరెక్టరు మరకా శివకృష్ణారెడ్డి వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఆయన ఉద్యోగాలు పొందిన వారితో పాటు సర్పంచు రంగనాథం, శీనులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ సుమారు 12సంవత్సరాల క్రితం యురేనియం ప్రాజెక్టుకు సంబంధించి మండలంలోని కనంకిందకొట్టాల సమీపంలో టైలింగ్ పాండు ఏర్పాటు చేశారన్నారు. ఈ టైలింగ్‌పాండుకు సంబందింధి కెకె కొట్టాల గ్రామానికి చెందిన వారి భూములు కోల్పోయారన్నారు. సాధారణంగా భూములు కోల్పోయిన వారందరికీ ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత యూసిఐఎల్ అధికారుల కు ఉందన్నారు. కానీ వారు పట్టించుకోకపోవడంతో భూనిర్వాసితుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. ఎన్నో మార్లు అధికారులకు విన్నవించుకున్నా భూనిర్వాసితులకు ఉద్యోగాల విషయంలో యూసిఐఎల్ అధికారులు నాన్చుతూ వచ్చారన్నారు. ఈ విషయమై యురేనియం ప్రాజెక్టు పరిధిలోని ఏడు గ్రామాల ప్రజలు ఎంపీ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఇందుకు స్పందించిన అవినాష్‌రెడ్డి అనేక దఫాలుగా కలెక్టరు, యూసిఐఎల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లా రన్నారు. ఎట్టకేలకు స్పందించిన యూసిఐఎల్ అధికారులు భూనిర్వాసితులు కెకె కొట్టాలకు చెందిన 7మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించా రన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఆశీస్సులతో ఎంపీ అవినాష్‌రెడ్డి చొరవతో భూ నిర్వాసితులకు ఉద్యోగవ కాశాలు కల్పించడం పట్ల యురేనియం ప్రాజెక్టు ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికే చాలా వరకు యురేనియం ప్రాంత ప్రజలకు అవినాష్‌రెడ్డి పరిష్కారం అందించినట్లు వెల్లడించారు.

ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో యోగివేమన జయంతి వేడు కలు ఘనంగా నిర్వ హించా రు. రిజిస్టర్ ప్రొఫెసర్ ఈ.సీ.సురేంద్ర నాథ్ రెడ్డి వేమన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. యోగి వేమన జయంతి వేడుకలను ఈ రోజు న తొలిసారిగా అధికారి కంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుందని రిజిస్టర్ ప్రొఫెసర్ ఈ.సీ.సురేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. వేమన సమకాలీన పరిస్థితులకు తగ్గట్టు రచనలు చేసినప్పటికీ అవి నేటికి కూడా సమాజానికి ఎంతో అవసరపడుతున్నా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ప్రొఫెసర్ ఈ.సీ.సురేంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ రిజిస్టర్ రాజేష్ కుమార్ రెడ్డి, సూపరింటెం డెంట్ వై. పవన్‌కుమార్ రెడ్డి, నేషనల్ ఈవెంట్ కోఆర్డినేటర్ వై.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్‌ల ఆధార్ సీడింగ్‌ను వేగవంతం చేయండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామాల వారీగా ఆ పోలింగ్ బూత్ పరిధిలో ఉన్న బీఎల్‌ఓలు, వీఆర్‌ఏలు, రెవెన్యూ సిబ్బంది కలిసి ఓటర్‌ల ఆధార్ సీడింగ్‌ను వేగవంతం చేయాలని డిప్యూటి కలెక్టర్ నరసింహులు పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఓటర్‌ల సీడింగ్ నమోదుపైన సచివాలయం సిబ్బంది, రెవెన్యూ సిబ్బందితో కలిసి సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జిల్లా డ్వామా పీడీ యాదభూషన్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి, తహసీల్దార్ రమేష్‌రెడ్డి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డితో కలిసి సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : టీడీపీ అధినేత నారా చంద్ర బాబు నాయు డు ఆదేశాను సారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇద్దేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు దువ్వూరు మండలం నీలాపురం గ్రామంలో మైదుకూరు టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఇంటింటికి వెళ్లి గత మూడున్నర ఏళ్లుగా జగన్ రెడ్డి హయాంలో తీసుకుం టున్న ప్రజా వ్యతిరేక విధానాల పై కరపత్రాలు ప్రజల కు ఇచ్చి వారి అభిప్రాయాన్ని తెలుసుకొని, వారి మొబైల్ నుండి 92612 92612 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇప్పించటం జరిగింది. ప్రజలతో వారు మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాలుగా జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నిలువునా ముంచేశారన్నారు. ఈ మూడు న్నర ఏళ్ళలో ప్రజా సమస్యల పరిష్కారంలో ఈ జగన్ రెడ్డి ప్రభు త్వం విఫలం అయ్యిందని, సైకో పాలన పోయి, సైకిల్ పాలన రావాలి అని అన్నారు. పెరిగిన, ధరలు, డీజల్, పెట్రోల్, ఇసుక, నిత్యావసర వస్తువుల ధర ఆకాశానికి అంటుకున్నదని ఇంటింటికీ వెళ్లి మహిళలకు, రైతన్నలకు, ప్రజలు కు వివరించడం జరిగినది.

బాధితులందరికీ ఆర్థికసాయం చేయండి

టీడీపీ అధ్యక్షులు మేకల మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ఆర్థికసాయం అందించాలని, కొన్ని ప్రమాద ఘటనల్లో మృతి చెందిన వారికి ఆర్థికసాయం అందించి మరికొందరి పట్ల వివక్ష చూపడం సరికాదని ఎర్రగుంట్ల మండల తెలుగుదేశం పార్టీ బాధ్యులు మేకల మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం ఆయన ఎర్రగుంట్లలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందించడం హర్షించదగ్గ విషయమే అయినప్పటికీ అయితే కొందరికి మాత్రమే సాయం చేయడాన్ని తాము తప్పు పడుతున్నామని ఆయన గుర్తుచేశారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి కొన్ని రోడ్డు ప్రమాద ఘటనలపైనే దృష్టి సారించి ప్రభుత్వం ద్వారా రూ.5లక్షలు, వ్యక్తిగతంగా రూ.లక్ష ఆర్థికసాయం అందించడం ఎమ్మెల్యే అనుసరిస్తున్న ద్వంద్వైఖరిని నిదర్శనమన్నారు. అలాకాకుండా దురదృష్టవశాత్తు మృతి చెందిన అన్ని కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత పాలకపక్ష ప్రజాప్రతినిధులపై ఉంటుందని ఆయన గుర్తుచేశారు. ఎమ్మెల్యే సొంత మండలం స్వగ్రామానికి అతి సమీప గ్రామాలైన చిలమకూరు, మాలేపాడు, ఎర్రగుంట్లలో అనేక మంది చనిపోయారని ఆయన గుర్తుచేస్తూ వీరిలో కొన్ని కుటుంబాలను పరామర్శించి మరికొందరిని విస్మరించడం ఎంతవరకు సబబని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ గ్రామాలలో ప్రమాదవశాత్తు మరణించిన వారు కూడా నియోజకవర్గ ప్రజలేనని ఆయా కుటుంబాలకు ఆర్థికసాయం అందించకపోవడం బాధాకరమన్నారు. మా నాయకుడైన నియోజకవర్గ ఇన్‌చార్జి దేవగుడి భూపేష్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు దిగడం తగదన్నారు. వైద్య వృత్తి నుండి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన సుధీర్‌రెడ్డి హుందాగా వ్యవహరిస్తే ప్రజలు హర్షిస్తారని లేని పక్షంలో వారే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ పాలగిరి బ్రహ్మానందరెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులు కొత్తపు శ్రీనివాసులురెడ్డి, చెమికల రామమోహన్‌రెడ్డి, సన్నపురెడ్డి సంజీవరెడ్డి, ఎన్.నాగభూషణ్‌రెడ్డి, హరినాధరెడ్డి, వీరేంద్రనాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, కె.అనిల్‌కుమార్‌రెడ్డి, వల్లెపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



లక్ష్యాల సాధనకు చిత్తశుద్ధితో పనిచేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాల అమలును పటిష్టవంతంగా అమలు చేస్తూ... ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు సంతృప్త స్థాయిలో అందించేలా కృషి చేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయం నుంచి రీ సర్వే, జాతీయ రహదారులకు భూసేకరణ, స్పందన గ్రీవెన్స్, ఏపీఐఐసీ భూముల మ్యుటేషన్స్, వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం, మత్స్యశాఖ, గృహ నిర్మాణంలో ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణం, గ్రామ వార్డు సచివాలయాలు, గడపగడపకు మన ప్రభుత్వం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ జిల్లాలో సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు అధికారులు అందరూ సమన్వయంగా కృషి చేయాలన్నారు. రీ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఫైనల్ ఆర్ఓఆర్, పోస్ట్ ఆర్ఓఆర్ కార్యక్రమాలను వేగవంతం చేయాలని, రీ సర్వేలో ఆయా దశలలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. స్పందన గ్రీవెన్స్ ను బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా ఎప్పటికప్పుడు నాణ్యవంతంగా పరిష్కరించాలన్నారు. 2022-23 రబి ఈక్రాప్ బుకింగ్ ను, పీఎం కిసాన్ ఈకేవైసీ కార్యక్రమాలను పటిష్టవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ వార్డు సచివాలయాలలో ఖాళీలను భర్తీ చేసే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అందిన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోన్న బీజేపీని ఓడించాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రజాస్వామ్యాన్ని, భారతీయ లౌకిక విధానాన్ని, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య కోరారు. గురువారం రాయచోటి సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం సాంబశివ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అతిథిగా హాజరైన ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి బీజేపీ ముప్పుగా మారిందన్నారు.దేశ సమగ్రతను, లౌకిక తత్వాన్ని, సామాజిక న్యాయాన్ని ప్రజా హక్కులను కాపాడాల్సిన బాధ్యత నుంచి మోడీ ప్రభుత్వం తప్పుకుంటుందన్నారు. బీజేపీ వైఖరితో దేశంలో లౌకిక తత్వం, ప్రమాదంలో, రాజ్యాంగం సంక్షేమంలో పడ్డాయన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రాల హక్కులు, అధికారాలను కాలరాస్తోందని, విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాలను కులదొయాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి ఉన్న శ్రద్ధ,ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయడానికి లేదన్నారు. ప్రభుత్వ సంస్థలతో పాటు రహదారులు, ఓడరేవులు, బ్యాంకింగ్ రంగాన్ని, రైల్వే లాంటి సంస్థలను కారుచౌకుగా అంబానీ,అదానీలకు అమ్మడానికి మోడీ ప్రభుత్వం సిద్ధమైందన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ విధానా లనే రాష్ట్రంలో కూడా అవలంబి స్తున్నాడని,ప్రజల హక్కులను కాలరాయడానికి జీవో నెంబర్ 1 లాంటివి తెచ్చి హక్కులను కాలరాయాలని చూస్తున్నాడని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను పోరాటాల ద్వారా వ్యతిరేకించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, సహాయ కార్యదర్శి మహేష్, సీపీఐ రాష్ట్ర సమితి సాంబ కృష్ణప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, సాంబశివ, విశ్వనాథ్ నాయక్, మురళి మనోహర్ రెడ్డి, సుమిత్ర, సుదీర్, రాధాకృష్ణ, జ్యోతి చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు

జగనన్న పాల వెల్లువ గ్రామ సభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని చిట్లూరు. హసనాపురం. సరస్వతి పల్లి. గ్రామాలలో శుక్రవారం నుంచి జగనన్న పాల వెల్లువ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో హైదర్ వల్లి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 తేదీన చిట్లూరు. పంచాయతీ మజ్జిగ వాండ్ల పల్లె 21న కల్పన చెరువు 23న బండపల్లి పంచాయతీలోని పుత్తుకూరుపల్లి 24న కొండవాండ్లపల్లి. హసనాపురం. పంచాయతీలోని ఎరంగివాండ్ల పల్లి 25న హసనాపురం పంచాయతీలోని కుమ్మరపల్లి. హసనాపురం కస్పపా. సరస్వతి పల్లి గ్రామాలలో జగనన్న పాల వెల్లువ కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రోటు ఆఫీసర్ గా సురేష్ కుమార్. మేటర్ ఏపీఎం రెడ్డమ్మ. కో మేటర్ సీసీలు ఉంటారన్నారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు రైతులు హాజరు కావాలన్నారు.

మామిడి చెట్లుకు నిప్పుపెట్టిన దుండగులు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని హసనాపురం పంచాయతీ చీకటి వాండ్లపల్లి చెందిన చీకటి చంద్ర మోహన్ అని వ్యక్తి హసనాపురం గ్రామం సర్వేనెంబర్ 9 4 7 6 1 లో 52 సెంటర్లలో 150 సీట్లు మామిడి చెట్లును పెంచుకున్నాడు. వాటి వయసు 8 సంవత్సరాలు గుర్తులేని వ్యక్తులు గొర్ల కాపర్లు బుధవారం రాత్రి కంచకు నిప్పంటించి నిప్పు పట్టించారు. కంచ కాల్తూ చెట్లు 50 పైగా పూర్తిగా ధ్వంసం అయినట్లు బాధితుడు వాపోయారు. తన భూమి అడివి ప్రాంతానికి ఆనుకొని ఉండడంతో గొర్ల కాపర్లు నిప్పు పెట్టి ఉండొచ్చునని బాధ్యతుడు వాపోతున్నాడు. 8 సంవత్సరాల పాటు మామిడి చెట్లను తన సొంత బిడ్డల నీరు పోసి పెంచుకున్నారని కాపు కొచ్చే సమయానికి చెట్లు పూర్తిగా కాలిపోవడంతో బాధితుడు లబోదిబోమంటున్నారు. సంబంధిత అధికారులు చర్య తీసుకొని తనకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని కోరారు.

యోగి వేమన జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-కెవిపల్లి: మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో యోగివేమన జయంతిని పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.ప్రజాకవి వేమన మూఢనమ్మకాలను ఎత్తిచూపి సామాజిక అంశాలపై పామరులకు కూడా అర్థమయ్యే విధంగా అచ్చమైన తెలుగు పద్యాలతో అలరించాడని వేమన గురించి ఏపీ మోడల్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి పి. రెడ్డి భాషా అన్నారు. విద్యార్థులు వివిధ పద్యాలను రాయుక్తంగా ఆలపించి అలరించారు. ఈ కార్యక్రమమం లో విద్యార్థులకి పద్య పఠనం, రచనపై పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ.ఎం .రెడ్డి ప్రదీప్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాస్ టౌన్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర -బి.కొత్తకోట: భారతీయ అంబేద్కర్ సేన టౌన్ కమి టీని గురువారం బాస్ కార్యాలయంలో సీనియర్ నాయకులు సమక్షంలో ఎన్నుకున్నారు టౌన్ అధ్యక్షులుగా మనీ .గౌరవ అధ్యక్షులుగా ఆవుల వెంకట రమణ ఉపాధ్యక్షులుగా నరేంద్ర ఓబులేష్ కార్యదర్శిగా ఆంజి లను ఎన్నుకున్నట్లు బాస్ సీనియర్ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు సచిన్ పలక వెంకటేష్ కెవి రమణ సింగన్న కొగర మాధవ కదిరప్ప గంగాద్రి భాస్కర్ పాల్గొన్నారు.

సౌమ్యనాధాలయ అభివృద్ధికి కృషి టీటీడీ జేఈవో వీరబ్రహ్మం

విశాలాంధ్ర-నందలూరు :: జిల్లాలో చారిత్రాత్మక సుప్ర సిద్ధ దేవాలయమైన నందలూరులోని శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. గురువారం ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిడి జెఈఓ వీరబ్రహ్మం మాట్లాడుతూ సౌమ్యనాథ ఆలయం టిటిడి ఆధ్వర్యంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి పనులు జరగడంలేదని పలు ఫిర్యాదులు అందాయని ఇవన్నీ వాస్తవం కాదన్నారు. పురావస్తు శాఖ నుంచి కొన్ని అనుమతులు వచ్చిన వెంటనే కొన్ని అభి వృద్ధి పనులు చేపడతామన్నారు. టిటిడి ఆధీనంలో ఉన్న ఏ దేవాలయం కూడా నిర్లక్ష్యం వహించే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి, వైసీపీ నాయకులు నడివీధి సుధాకర్, తుమ్మల శ్రీధర్, మన్సూర్, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

దీక్షలను జయప్రదం చేయాలని గోడపత్రికలు విడుదల

విశాలాంధ్ర- మదనపల్లి : సుదీర్ఘ పోరాటాలు త్యాగాల ఫలితంగా ఏర్పాటైన విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటు కరణ చేయకుండా పోరాటాల ద్వారానే విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కృష్ణప్ప, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. గురువారం సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మదనపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం జరిగే దీక్షలను జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణప్ప, సాంబశివ మాట్లాడుతూ దాదాపు 700 రోజులుగా విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి పేరుతో ఆందోళనలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసి తీరుతామని చెప్పడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈనెల 23 వ తేదీన విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే నిరసన దీక్షలో కార్మిక వర్గం, రాజకీయ పార్టీలు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ మదనపల్లి పట్టణ కార్యదర్శి మురళి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మదనపల్లి పట్టణ కార్యదర్శి మురళి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి దేవ, శోభ,నాగరాజు, గోపాల్, నరసింహులు,బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

పోరుబాట పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-మదనపల్లి :జగనన్న కాలనీల ఇంటి నిర్మాణానికి అవసరమైన కర్చును పెరిగిన ముడి సరుకుల ధరలకు అనుగుణంగా ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, సిమెంటు,కమ్మి, ఇసుక ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలని, కాలనీలలో మౌలిక సదుపాయాలను కల్పించాలని, టిడ్కో అపార్ట్మెంట్లను లబ్ధిదారులకు అప్పగించాలని సిపిఐ మదనపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో పోరుబాట పోస్టర్లను కొళ్ళబైలు కాలనీలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు క్రిష్ణప్ప పెరిగిన ధరలకు అనుగుణంగా ఇండ్ల లబ్ధిదారులకు రూ. 5లక్షలు ఇవ్వాలని, సిమెంటు, కమ్మి, ఇసుక ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబ , సిపిఐ పట్టణ కార్యదర్శి కే మురళి,చంద్రశేఖర్,దేవా,శోభ,లబ్ధిదారులు ఇతరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురుకి గాయాలు

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు- చిత్తూరు జాతీయ రహదారి పైన.యం జె ఆర్ కాలేజ్ దగ్గర..రెండు కార్లు అదుపుతప్పి ఢీకొన్నాయి. కర్ణాటక రాష్ట్రం ముళబాగల్ నుంచి సొంత ఊరు రాయ చోటికి వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న పీలేరు నుంచి పులిచెర్లకు వెళుతున్న కారు ఎదురు ఎదురుగాఢీకొన్నాయి.ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి .ఒకరు పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకొన్న పీలేరు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పైప్ లైను పనులు పునఃప్రారంభం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని వెలిగల్లు జలాశయం నుంచి గోరాన్ చెరువు, అరవీడు గోపనపల్లి, ఎగువగొట్టి వీడు, వడ్డేపల్లె ,మాధవరం గ్రామాలకు గతంలో నిలిచిపోయిన త్రాగునీటి పైపు లైన్ పనులను గురువారం నుండి పునఃప్రారంభం చేశారు.స్థానిక గోరాన్ చెరువు గ్రామంలో డీ ఈ శ్రీనివాసులు రెడ్డి,ఏఈ హరినాథ్ రెడ్డి, మాజీ సర్పంచి నాగిరెడ్డి,మాజీ ఎంపిటిసి చిన్న రెడ్డి,స్థానిక వైకాపా నాయకులు వెంకటాద్రి, బ్రహ్మానంద రెడ్డి లు కలిసి పూజలు చేసి పనులు ప్రారంభిచారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో నిలిచిపోయిన పైపులైను పనుల ను ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆదేశానుసారం త్వరతిగతిన పనులు పూర్తి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో గుత్తేదారులు బంగారు రెడ్డి,సుబ్బారెడ్డి, సూపర్ వైజర్ హరీష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజా కవి వేమన జయంతి వేడుకలు

విశాలాంధ్ర-చిట్వేలి : ప్రజాకవి యోగి వేమన జయంతి వేడుకలు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉన్న వేమన విగ్రహానికి ఉప సర్పంచ్ ఉమామహేశ్వర రెడ్డి అధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఎన్నెన్నో నీతి పద్యాలను వాటి తాత్పర్య సహితం అర్థ వంతమైన నీతి వాక్యాలతో అందరికీ అర్థమయ్యే రీతిలో మనకు అందించిన ప్రజాకవి యోగి వేమన మనకు ఎంతో స్ఫూర్తి దాయకమని ఆయన జయంతి సందర్భంగా ఆయన స్మరించు కోవడం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేమన జయంతి

విశాలాంధ్ర -మదనపల్లి : బెంగళూరు రోడ్డు లోని వైయస్సార్ హాస్టల్ ఆవరణము నందు రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో శ్రీ శ్రీ మహాయోగి వేమన 611 జయంతిని కార్యక్రమం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు డాక్టర్ ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ విశ్వ కవి యోగివేమన రచించిన పద్యాలు ఎన్ని తరాలైనా ప్రజలు మరవలేరని, పామరులకు సైతం అర్థమయ్యే విధంగా, పద్యాలతో తన సాహితి ప్రజ్ఞతో తెలుగు ప్రజలను గావించమని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం యోగి వేమన ను ఒక చరిత్రకాడని గుర్తించి మొట్టమొదటిసారి ప్రభుత్వ అధికారులతో యోగి వేమన జయంతిని జరిపించడం చాలా సంతోషించదగ్గ విషయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు టి రామచంద్రారెడ్డి , కోశాధికారి అంకిరెడ్డి, ఉపాధ్యక్షులు వి సాంబశివారెడ్డి, సహాయ కార్యదర్శి కే సుధాకర్ రెడ్డి, న్యాయ సలహాదారులు ఏ శివరాం రెడ్డి, వై వి విశేష్వారెడ్డి , సమన్వయకర్త పి రామమోహన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎం చంద్రశేఖర్ రెడ్డి సురేందర్ రెడ్డి, టీ రాజారెడ్డి, డి మల్ రెడ్డి, ఆర్ శివకుమార్ రెడ్డి, జే కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేమారెడ్డి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కలికిరి: యోగివేమన (వేమారెడ్డి) 610వ జయంతి వేడుకలను రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం కలికిరి క్రాస్ రోడ్ బీడీ కాలనీ సమీపంలో గల ధరణి హోటల్ వద్ద రెడ్డి జేయేసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులి సత్యనారాయణ రెడ్డి, గౌరవాధ్యక్షులు వై.ఆదినారాయణ రెడ్డి ల ఆధ్వర్యంలో వేమారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి టెంకాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. వేమన ప్రజా కవి, సంఘ సంస్కర్త అని ఏ ఒక్కరు వేమన పద్యాలు తెలియని వారు ఉండరని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు సహదేవరెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకట నారాయణ రెడ్డి, మోహన రెడ్డి, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేమను ఘన నివాళులు

విశాలాంధ్ర-పీలేరు : స్థానిక మండల విద్యాశాఖా కార్యాలయములో జరిగిన నేడు వేమన జయంతి సందర్భంగా సీ.ఆర్.పీ మరియు తెలుగు భాషాసమితి అధ్యక్షుడు జలకనూరి మురళీధర్ రాజు మరియు ఉపాధ్యాయులు వేమన చిత్ర టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ యోగి వేమన తెలుగు ప్రజలకు పద్య నీతి మరియు వేదాంతాన్ని తెలిపిన ప్రజా కవియని ,వేమన గొప్ప యోగిని ఇతని నీతి పద్యాలు సమాజ శ్రేయస్కరమని, వేమన యంతటి యోగి,కవి సమాజ సంస్కర్త ఇంకఎవరూ లేరన్నారు.తన పద్యంలో విశ్వదాభిరామ వినురవేమ అనే మకుటంతో విశ్వమంతా వెలుగు నింపాడని అంటూ ఆయన అనేక వేమన పద్యాలను పాడి వినిపించారు. ఈకార్యక్రమములో ఉపాధ్యాయులుశ్రీధర్ ,జగన్మోహన్, క్రిష్ణ మూర్తి, మునిరత్న, సీఆర్పీలు మాధవి,అశోక్ ,నాగరాజు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో బాధితుల పక్షాన పోరుబాట

విశాలాంధ్ర-గాలివీడు: మండలవ్యాప్తంగా జగనన్న కాలనీలోని లబ్ధిదారులకు ఇచ్చే 1,80,000 ను ఐదు లక్షలకు పెంచాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనువాసులు డిమాండ్ చేశారు.గురువారం సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక గుర్రాల మిట్ట,అరివీటివాళ్ళపల్లి, నల్లగుట్టలోని జగనన్న కాలనీల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో గృహనిర్మాణం బిల్లులు రూ5 లక్షలకు పెంచాలని,మౌలిక సదుపాయాలు కల్పించాలని, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకుఈనెల 17 నుంచి 30వ తేదీ వరకు సంతకాల సేకరణ అనంతరం లబ్ధిదారులతో ఫిబ్రవరి 6వ తేదీన కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోరుబాటలో జగనన్న కాలనీ లబ్ధిదారులు,టీ డ్కో ఇళ్ల లబ్ధిదారులు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని లబ్ధిదారులను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నచ్చు భాస్కర్, సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి, దీపక్,మండల నాయకులు కృష్ణవేణి,తదితరులు పాల్గొన్నారు.

మీట్స్ లో ఇండస్ట్రియల్ డ్రోన్ మేకింగ్‌పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల నందు మూడు రోజుల పాటు "ఇండస్ట్రియల్ డ్రోన్ మేకింగ్ అండ్ పిలొటింగ్ పై హాండ్స్ ఆన్ వర్కుషాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిధిగా ఫోపెల్ డ్రోన్ టెక్ ప్రైవేట్ లిమి టెడ్ సీఈఓ ఏ. గోపి రాజా, పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నియంత్రణ మోడ్, ఆపరేటింగ్ వాతావరణం మరియు పనితీరు గురుంచి ఆయన వివరించారు. రవాణా, భద్రత, లాజిస్టిక్స్, సాఫ్ట్వేర్ మొదలైన రంగంలో అయినా, పరిశ్రమలు తమ అనేక వృత్తిపరమైన కార్యకలాపాలను నిర్వహించడానికి ఈ టెక్నాలజీస్‌ను ఉపయోగిస్తు న్నారని, ఉద్యోగ అవకాశాలు కూడా పుష్కలంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్, చీఫ్ సైటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ ఈశ్వర్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ముప్పు లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు రూ. 5లక్షలు ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: జగనన్న కాలనీల లో నిర్మాణంలో కొనసాగుతున్న ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షల రూపాయలు చొప్పున మంజూరు చేసి ఇండ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం సహకరించాలని సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు టి రాధాకృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గురువారం సిపిఐ పార్టీ కార్యాలయంలో పోరుబాటకు సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ పేదలు ఎదుర్కొంటున్న జగనన్న సమస్యల పరిష్కారం కోసం చారిత్రాత్మక ఉద్యమానికి శ్రీకారం చుట్టామన్నారు. సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 17 నుండి 30 వరకు జరిగే సిపిఐ పోరుబాటలో భాగంగా సిపిఐ పార్టీ కార్యాలయంలో వాల్ పోస్టులు విడుదల చేశారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి జి సుధాకర్ తదితరులు పాల్గొని వాల్ పోస్టులు విడుదల చేశారు.

వరకట్న వేధింపులకు వివాహితం బలి

విశాలాంధ్ర -రామసముద్రం: వరకట్న వేధింపులకు వివాహిత బలైనసంఘటన గురువారం రామసముద్రం మండలంలో చోటుచేసుకుంది. మృతురాలు కుటుంబ సభ్యుల కథ మేరకు వివరాలు మండలంలోని ఎలవనెల్లూరు పంచాయతీ బలసముద్రం గ్రామానికి చెందిన గణేష్ కు చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం మాదనపల్లి పంచాయతీ దర్గా చీమనుపల్లి చెందిన అన్నయ్య కుమార్తె అమృత తో మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఈ నేపథ్యంలో గడచిన శనివారం తన కుమార్తె కనపడలేదని అమృత తల్లి లక్ష్మీదేవి రామసముద్రంపోలీసులకు ఫిర్యాదు చేసింది . బలసముద్రం సమీపంలో అమృత చెరువులో శవమై తేలింది విషయం తెలుసుకున్న మదనపల్లి రూరల్ సీఐ శివాంజనేయులు ఎస్సై రవీంద్రబాబు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించినారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అమృత మృతి చెందిన విషయంబంధువులకు తెలియడంతో 200 మంది దాకా స్థానిక పోలీస్ స్టేషన్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అమృత మృతికి భర్త గణేష్ కారణమని ఆరోపించార. గణేష్ ను కఠినంగా శిక్షించాలంటూ ఆందోళన చేపట్టారు. వరకట్న వేధింపులకు తమ బిడ్డ బలైందని కన్నీటి పర్యంతమయ్యారు పోలీసులు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఎస్సై రవీంద్రబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చంద్రబాబును సీఎంను చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర -రామసముద్రం: చంద్రబాబు నాయుడిని ముఖ్య మంత్రి చేయడమే లక్ష్యమని మదనపల్లి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరామ నేను జయరామ నాయుడు పేర్కొన్నారు. గురువారం ఆయన రామసముద్రం మండలంలో విస్తృతంగా పర్యటించారు మండలంలోని కమ్మవారి పల్లి పంచాయతీ ఎర్రబోయినపల్లి గ్రామంలో ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అలాగే దిన్ని పల్లె గ్రామంలో ఓం శక్తి భక్తులకు బస్సు సౌకర్యం కల్పిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని తెలిపారు. అభివృద్ధి కుంటుపడిందని సంక్షేమ పథకాలు అరకొర గా అందుతు న్నాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయకత్వానికి పూర్తిస్థాయిలో మద్దతు పలుకుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటరమణ పెంచుపాడు స్వామి దినపల్లె నాగరాజ రెడ్డప్ప రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పలు ఆలయాల్లో చోరి

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నాగిరెడ్డిపల్లె, పాటూరు పంచాయితీలోని పలు ఆలయాలు చోరీలకు గురైన సంఘటన గురు వారం చోటుచేసుకుంది. నాగిరెడ్డిపల్లె పంచాయితీలోని నారాయణ రాజుపేటలో వెలసిన చర్చి నందు కొందరు గుర్తు తెలియని దుండగులు చర్చి తాళాలు పగులగొట్టి హుండీని బయట ఆవరణంలో పడవేయడం జరిగింది. అదేవిధంగా పాటూరు పంచాయితీలోని రాముల దేవాలయం నందు కూడా గుడి తాళాలు పగులగొట్టి హుండీని బయట పడివేయడం జరిగింది. దీనితో సమాచారం తెలుసుకున్న మండల ఎస్ఐ మైనుద్దీన సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేసిన అనంతరం దేవాలయాల హుండీలలో ఎటువంటి సొమ్ము లేదని, ఎటువంటి అభరణాలు వగైరా చోరీకి గురి కాలేదన్నారు. తమ సిబ్బందితో మరింత పహారా కాసి ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూసుకుంటామని తెలిపారు.

శరీర మార్పులు గమనించి ఆరోగ్యంగా జీవిద్దాం..
డాక్టర్ చంద్రశేఖర్ నాయక్

విశాలాంధ్ర-పీలేరు: శరీర కణాల అసాధారణ పెరుగుదల బహుశా క్యాన్సర్ కావచ్చు, శరీర సహజ మార్పులను గమనిస్తూ ఆరోగ్యంగా జీవిద్దామని ఇందుకు అవగాహన అందరికి అవసరమని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ బాలికలకు విజ్ఞప్తి చేశారు. గురువారం పీలేరు చైతన్య జూనియర్ కాలేజి విద్యార్థినిలకు క్యాన్సర్-నివారణలి చర్యలు అంశం పై డాక్టర్.చంద్రశేఖర్ నాయక్ అవగాహన కల్పించారు. క్యాన్సర్ లలో ఒకటైన గర్భాశయ క్యాన్సర్ ,హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్.పి.వి) వల్ల సంభవిస్తుందని, కొందరిలో క్యాన్సర్ వ్యాధి ప్రారంభ దశలో లక్షణాలు కనిపించకుండా ఉండవచ్చునని, ప్రతి ఒక్కరికి తన శరీరంలో కలిగే ప్రతికూల మార్పులు గమనిస్తూ ఉండాలని, రుతుక్రమంలో భిన్నమైన మార్పులు, అధిక స్రావాలు, నడుము, కడుపు నొప్పి , అలసట, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, మూత్ర విసర్జనలో నొప్పి, మొదలగు లక్షణాలు ఉంటే తక్షణ డాక్టర్ సలహాలు సూచనలు అవసరమని, మంచి జీవనశైలిలో భాగంగా ధూమపానం ఆపడం, వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడం, పరిసరాలను పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ ఆరోగ్యకర ఆలోచనలు కలిగి ఉండాలని, డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, కళాశాల ప్రిన్సిపాల్ నాగార్జునరెడ్డి, పర్యవేక్షకులు కుసుమ,ఏ.యన్.యం.విజయకుమారి,ఆశా కార్యకర్త లు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాల పంపిణీలో ప్రభుత్వం విఫలం: టీడీపీ

విశాలాంధ్ర- రామాపురం : నాణ్యమైన పొద్దు తిరుగుడు విత్తనాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు.మండలంలోని రాచపల్లి పంచా యతీ లోని మంగళపల్లి, చిన్న కొండ వాండ్లపల్లి, సిద్రవాండ్ల పల్లి, కొలిమికాడపల్లి, రాజు పల్లి, వడ్డేపల్లి, కొవ్వూరు వాండ్లపల్లి, కొమ్మురు వాండ్లపల్లి గ్రామాలలో గురువారం మన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామాల్లో ఆయనకు మహిళలు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అరాచకాలు గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలు నాణ్యమైనవి ఇవ్వకుండా నాసిరకం విత్తనాలు ఇవ్వడంతో రైతు నష్ట పోతున్నారని ఆయన అన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో అధికార పార్టీ వాళ్లకే విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని మిగతా రైతులు బ్లాక్ 3,500 వరకు ప్యాకెట్ కు డబ్బులు పెట్టి కొనుగోలు చేయవలసి వచ్చిందని ఇంటింటి ప్రచారంలో రైతులు ప్రజలు ఆయనకు తెలియజేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో రైతులకు అందవలసిన విత్తనాలు నాసిరకంగా పంపిణీ చేయడంతో రైతులు చాలా వరకు నష్టపోతున్నారు అన్నారు. నాలుగేళ్ల పాలన దురదృష్టంగా మారిందని అన్నారు. అధిక వర్షాలు పడడంతో నియోజకవర్గం లోని పంటలు చాలా వరకు దెబ్బతిని వారికి ప్రభుత్వం నష్టపరిహారం కూడా ఇవ్వకుండా పార్టీ నాయకులకే నష్టపరిహారం అందిందని అన్నారు. గతంలో పంటలేసి నష్టపోయిన వారికి నష్టపరిహారం అందలేదని ఆయన వాపోయారు. ప్రభుత్వం ప్రకటనలు తప్ప చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే నాణ్యమైన విత్తనాలు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అన్ని సమకూరుస్తాయని ఆయన అన్నారు. ఎక్కడ చూసినా అవినీతి అరాచకాలు నాశరకమైన ఇత్తనాలు రైతులను మోసం చేస్తున్నారన్నారు. తాగునీటి సమస్య అన్ని గ్రామాలలో ఉందని ప్రజలు ఇంటింటికి వెళ్లినప్పుడు ఆయన దృష్టికి తెచ్చారని రక్షిత మంచినీటి పథకాలు చెడిపోయిన వాటిని మరమ్మతులు చేయలేదని ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మధన్ మోహన్, యువరాజ్, గంగిరెడ్డి, వెంకట్రాంరెడ్డి. చాన్ బాష, నాగభూషణ్ రెడ్డి, కాసిం పీరా, రామ్మోహన్, రవీందర్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వేమన జయంతి వేడుకలు

విశాలాంధ్ర- కమలాపురం : స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ పిజి కళాశాలలో ఆడిటోరియంలో వేమన జయంతి పురస్కరించుకొని "ప్రజాకవి" వేమన జయంతి వేడుకలు తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులకు పద్య పఠనం (వేమన పద్యాలు) పోటీలు , అదేవిధంగా వేమన జీవితం, చారిత్రక విశేషాల గురించి వక్తృత్వ పోటీలు కూడా నిర్వహించారు. వీటిల్లో మంచి ప్రతిభను కనబరచిన విద్యార్థులకి ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. పల్లా కృష్ణ మాట్లాడుతూ రాయలసీమలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కవులలో వేమన ప్రత్యేక స్థానం పొందారని, ఒక రకంగా అభ్యుదయ భావాలు కలిగిన మానవతా వాది వేమన అని అన్నారు. విద్యార్థులు పద్యాలను లయబద్ధంగా, రాగయుక్తంగా పఠించాలని తెలియజేశారు. తెలుగు శాఖ అధ్యక్షులు డా. ఎం.లక్ష్మయ్య మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువల ప్రాధాన్యతను గురించి ఎలుగెత్తి చాటిన ప్రజాకవి వేమనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏ సి కో-ఆర్డినేటర్ డా. జి.వినోద్ కుమార్ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.

ఎస్సీ వర్గీకరణపై బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తాము అధి కారంలోకి వస్తే వందరోజుల్లో వర్గీకరణ బిలు ్లకు చట్టబద్ధత కల్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి బిజెపి 9 ఏళ్లు గడుస్తున్నా పరిష్కారం చూపెట్టకుండా నిర్లక్ష్యం చేయడం అన్యాయమని ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా కన్వీనర్ బండ కింద మనోహర్ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం రాయచోటి బిజెపి కార్యాలయం వద్దకు వెళ్లి బిజెపి రాష్ట్ర మేధావుల సంఘం సభ్యులు డా.శ్రీనివాస కుమార్ రాజు కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో వివాదాస్పద బిల్లులను పార్లమెంట్ ద్వారా ఆమోదింపజేసుకుంటూ అందరూ అను కూలంగా ఉన్న పైసా కూడా భారం పడని న్యాయమైన వర్గీకరణ సమస్య పరిష్కారం విషయంలో మాత్రం బిజెపి చేస్తున్న తీవ్రమైన నిర్లక్ష్యమే మాదిగ, మాదిగ ఉపకులాల సమాజానికి శాపంగా మారుతోందని వర్గీకరణ చేస్తారా.. చేయరా? తక్షణమే తేల్చాలని పేర్కొన్నారు. ఇంకెంత కాలం ఎదురుచూడాలి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయచోటి మండల కన్వీనర్ ఆనంద్, సుబ్బారాయుడు, ఎంఈఎఫ్ నాయకులు హరిబాబు, శివతేజ, రామాంజి పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయానికి లక్ష నూట పదహార్లు విరాళం

విశాలాంధ్ర - సుండుపల్లె : శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణానికి రాజంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి విజయసాగర్ రెడ్డి (మదన్ రెడ్డి) లక్ష నూట పాదహారు రూపాయలు విరాళంగా అందజేశారు. అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని ఏటిగడ్డరాచపల్లి సమీపంలో వెంకన్న ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణం కోసం లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం విజయ సాగర్ రెడ్డి ఔదార్యానికి నిదర్శనమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆ ఏడుకొండల వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా తమ కుటుంబానికి ఉండాలని అన్నారు.దాత మదన్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలందరికీ మంచి జరగాలని గ్రామస్తులు ఆలయం నిర్మించడం సంతోషం దాయకం అన్నారు. మండల కేంద్రానికి సమీపంలో వెంకటేశ్వర స్వామి ఆలయం ఉంటే వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకునేందుకు అందరికీ వీలుగా ఉంటుందని అన్నారు. ప్రజలందరికీ మంచి జరగాలని, మండల ప్రజలు, రైతులు ఆయురారోగ్యాలతో పాడిపంటలతో తులతూగాలని మనసులో స్మరించుకొని ఆర్థిక సాయం చేయడం జరిగిందని ఆయన తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ మెంబర్లు గంగరాజు, రెడ్డయ్యరాజు, పెద్దబలిజపల్లి గ్రామస్తులు, ఏటిగడ్డరాచపల్లి గ్రామస్తులు, గోవింద భక్తులు పాల్గొన్నారు.

ఆర్‌టీఎస్ శిక్షణ శిబిరం

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో నియోజకవర్గంలో ఆర్‌టీఎస్ శిక్షణ శిబిరం కార్యక్రమాన్ని టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కడప పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ట్రైనర్స్ ఆర్టీఎస్ శిక్షణ శిబిరాన్ని యొక్క ముఖ్య ఉద్దేశాలను తెలిపారు.టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి క్రిష్ణ నియోజకవర్గం లోని క్లస్టర్ కమిటీ నాయకులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కమిటీ ఇన్చార్జులకు ఓటర్ వెరిఫికేషన్ పక్కాగా చేపట్టాలని డూప్లికేట్ ఓటర్స్, చనిపోయిన ఓటర్లను గుర్తించాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ విధి విధానాలను వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికి చేరవేసే విధంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సామాజిక మాధ్యమాల వినియోగం మరింత పెంచాలని సోషల్ మీడియా, డిజిటల్ సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. కడప పార్లమెంటులోనే మొట్టమొదటిగా గెలిచే స్థానం కమలాపురం నియోజకవర్గం అని జిల్లా టీడీపీ నాయకులు అన్నారు. అనంతరం త్వరలో జరగబోయే పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించడంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి టీడీపీ అభ్యర్థిని గెలిపించాలని తెలిపారు.

వేమన పద్యాలు అద్భుతం: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సామాన్య ప్రజలకు అర్థమయ్యే భాషలో పద్యాలు రాసి సాహిత్యాన్ని సమాజానికి చేరువ చేసిన ఘనత యోగి వేమనకు దక్కుతుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. గురువారం విశ్వకవి యోగి వేమన గారి జయంతి సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ గిరీష పిఎస్ వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాకవి యోగి వేమన తెలుగు సాహితీ రంగానికి అందించిన పద్యాలు గొప్ప సంపదన్నారు. వేమన పద్యాలు సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే వాడుక భాషలో అద్భుతమైన కవిత్వం అందించి సామాజిక రుగ్మతలపై, సమాజ సంస్కరణకు కృషి చేసిన గొప్ప దార్శనికుడు వేమన అన్నారు. వేమన తెలుగు సాహిత్య, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసి అరుదైన స్థానం పొందిన గొప్ప మహనీయుడుగా పేరు పొందారన్నారు. తెలుగు భాషను, భావాన్ని ప్రజలకు చేరువ చేసిన ఘనత వేమనకే దక్కుతుందన్నారు. వేమన ప్రతి రంగాన్ని నిశితంగా పరిశీలించి అప్పటి సమాజంలో జరిగే అన్యాయాలు, అక్రమాలపై తనదైన శైలిలో నిర్భయంగా నిజాయితీగా వర్ణించారన్నారు. వేమన ఆవిష్కరించిన నైతిక విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో బాలకృష్ణ, ఇరిగేషన్ ఎస్ ఈ కృష్ణమూర్తి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ విభాగపు సూపరింటెండెంట్ శ్రావణి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

సమయం కంటే ప్రాణం విలువైంది: ఎంవిఐ

విశాలాంధ్ర -రాజంపేట: ఉరుకులు, పరుగులు జీవితంలో ప్రతి వాహనదారుడుకి సమయం విలువైనదే కానీ ప్రాణం అంతకంటే విలువైం దని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి. వినోద్ కుమార్ అన్నారు. గురువారం ఎంవిఐ కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏటా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా 34వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సీతా రామిరెడ్డి ఆదేశాల మేరకు రాజంపేట డివిజన్లోని ఏడు మండలాలలో రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఒక మండలంలో ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రధానంగా యువత మద్యం సేవించి వాహనాలు నడప రాదన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి అన్నారు. తద్వారా కుటుంబంలో తీరని విషాదం మిగులుతుందన్నారు. విద్యార్థులు కూడా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డు దాటే ముందు రెండు వైపులా చూసి ముందుకు వెళ్లాలన్నారు. ఆటో ఓనర్స్ సీటు పరిమితికి మించి ఎక్కువ మందిని ఎక్కించుకోరాదు అన్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలను ఓవర్టేక్ చేసే ముందు జాగ్రత్తలు పాటించాలి అన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డుపై వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తే రహదారులపై జరుగుతున్న ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. గడచిన రెండేళ్లతో పోలిస్తే చాలావరకు రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు.

దక్షిణ కాశిగా పుష్పగిరి క్షేత్రం అభివృద్ధి

విశాలాంధ్ర - కమలాపురం : నియోజకవర్గం కేంద్ర పరిధిలోని వల్లూరు మండలంలోని దక్షిణ కాశిగా పేరుపొందిన పుష్పగిరి క్షేత్ర అభివృద్ధి పూర్వ వైభోగం కొరకు జగన్మాత మారమ్మ ధర్మకర్త సట్టి భారవి భాస్కర్ శ్రీరామరాజ్యం హిందుత్వం చైతన్య వేదిక వ్యవ స్థాపకుడు అంబాబత్తుల అండ కోదండ రాముడు తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం జగద్గురువులు విద్యా శంకర భారతి స్వామి వారికి వినతి పత్రం అందజేశారన్నారు. పుష్పగిరి క్షేత్ర వైభవం లో భాగంగా పుష్పగిరి గిరి ప్రదక్షణను పునః ప్రారంభించాలని , తెలిపారు వంతెన నిర్మాణము, ఔషధ మొక్కల పెంపకం, మొదలగు నాలుగు పేజీలతో కూడిన వినతి పత్రంలో పొందుపరిచామన్నారు. స్వామి వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

పక్కా గృహాలు నిర్మించని లబ్ధిదారులకు నోటీసులు జారీ చేయాలి: సిఎస్‌వో

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని ఉప్పర పల్లిలో పక్కా గృహాలు నిర్మించని 88 మంది లబ్ధిదారులకు, గృహ నిర్మాణాలకు రుణాలు పొంది సకాలంలో చెల్లించని లబ్ధిదారులకు నోటీసులు జారీ చెయ్యాలని సిఎస్ఓ శ్రీలక్ష్మి, తహశీల్దార్ శంకర్రావుకు ఆదేశించారు. సిద్దవటం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం పక్కగృహాలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహ నిర్మాణాల కోసం లే ఔట్ కాలనీలలో లబ్ధిదారులకు విద్యుత్, నీటి సౌకర్యం వంటి సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. పక్కా గృహాల లక్ష్యాలను అధికారులు సమన్వయంతో పూర్తి చెయ్యాలన్నారు. గృహ లబ్ధిదారులతో కలవనట్లయితే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలానికి 1167 గృహాలు మంజూరు అవగా అందులో 190 పూర్తయ్యాయన్నారు. 234 గృహాలు బిబిఎల్ దశలో ఉండగా, 534 గృహాలు బిఎల్, 106 గృహాలు ఆర్ఎల్ 105 గృహాలు ఆర్సీ దశలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శంకర్రావు, ఇంచార్జి ఎంపిడిఓ పులిరామ్ సింగ్, ట్రాన్స్కో ఏఈ జయచంద్ర, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మానస, ఇంచార్జి హౌసింగ్ ఏఈ చెన్నయ్య, వెలుగు ఏపిఎం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామాపురం : కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం కసిరెడ్డి గారి పల్లి పంచాయతీ కొత్త రోడ్డు నారాయణపురానికి చెందిన చాట్ల రమణయ్య(49) బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లగేజ్ ఆటో ఢీకొని తీవ్రంగా గాయ పడ్డారు. 108 లో చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలిం చారు. అక్కడ చికిత్స పొందు తూ గురువారం మృతి చెందినట్లు రామాపురం ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నట్టు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులు అప్పగించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

భూ కబ్జాకు యత్నం

- అడ్డువచ్చిన వ్యక్తిపై దాడి -తీవ్ర గాయాలు పాలైన బాధితుడు

విశాలాంధ్ర -రాజంపేట: డివిజన్ కేంద్రంలోని ఓబులవారిపల్లి మండలంలోని 458 సర్వే నెంబర్‌లో కొమ్మూరు తాండవ కృష్ణారెడ్డికి పెద్దల ద్వారా సంక్రమించిన స్థలం ఉండేది. తన సొంత స్థలానికి హద్దులు ఏర్పరచుకునేందుకు పర్యాయాలు ప్రయత్నించినప్పటికీ తన సమీప బంధువులు గత కొన్ని సంవత్సరాలుగా అడ్డువస్తూ తాండవ కృష్ణారెడ్డి పై పలు పర్యాయాలు దాడి చేస్తూ వస్తున్నారు. ఈ స్థలంలో బుధవారం తాండవ కృష్ణారెడ్డి వాస్తు ప్రకారం ట్యాంకు నిర్మించుకు నేందుకు సిమెంటు దిమ్మెలు వరలు తీసుకురాగా అక్కడికి కొమ్మూరు కృష్ణారెడ్డి అలియాస్ బాబు, సుశీలమ్మ మరి కొంత మందితో అక్కడికి వచ్చి తాండవ కృష్ణరెడ్డిని నానా దుర్భాషలాడుతూ విచక్షణారహితంగా కర్రలతో దాడి చేయడం మొదలు పెట్టారు. ఇదే సమయంలో తాండవకృష్ణారెడ్డి కుమారుడు మరియు బావమరిది అడ్డు రావడంతో అతనికి ప్రాణాపాయం తప్పింది. తాండవకృష్ణారెడ్డిని వారు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అయితే తాను తన స్థలం కు సరిహద్దులు నిర్మించుకు నేందుకు రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు సహకరించ వలసిందిగా కోరారు. అదేవిధంగా తనకు వీరి నుంచి ప్రాణహాని ఉందని తెలియజేశారు. అనంతరం తాండవ కృష్ణారెడ్డి కుమారుడు, బావమరిది ఇదే విషయంపై డిఎస్పి శివ భాస్కర్ రెడ్డిని కలిసి సమస్యను వివరించారు.

తిరుమల తరహాలో బ్రహ్మోత్సవాలు
అభివృద్ధి కార్యక్రమాలు త్వరగా పూర్తి చేయాలి
కాంట్రాక్టర్లకు టీటీడీ జేఈఓ ఆదేశం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట కోదండరామాలయ బ్రహ్మోత్సవాలను తిరుమల తరహాలో చేసేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేశామని దాంతో పాటు రామాలయ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని కోదండరామాలయ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. అందుకు అధికారులు రామాలయ పరిసర ప్రాంతాలు అంగరంగవైభవంగా పచ్చదనంతో పాటు ఉంటే పచ్చదనం ఎక్కడుంటే అక్కడ చల్లదనం ఉంటుందని అటవీశాఖ అధికారులకు తెలిపారు. రామాలయం చుట్టు చెట్లు నాటి చల్లదనాన్ని ఇస్తే బాగుంటుందన్నారు. రామాలయం ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని నాసిరకం కాకుండా వేగవంతంగా పనులను పూర్తి చేయాలన్నారు. రామాలయంకు వచ్చేభక్తులకు ఫిబ్రవరి 1 నుంచి అన్నప్రసాదం మెనూ మార్చామని పప్పు, రసం, సాంబారు, మజ్జిగతో పాటు పలు రకాలైన ఆహార పదార్థాలు ఏర్పాటు చేశామన్నారు.

వేమన జయంతి సందర్భంగా
కటారు పల్లెకు తరలిన రెడ్డి బంధువులు
పర్యాటక శాఖ మంత్రి ఆర్ కే రోజాకి సన్మానం

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రానికి చెందిన ఏపీ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి వెంకట శివారెడ్డి ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు,రెడ్డి బంధువులు అన్నమయ్య జిల్లా సరిహద్దు జిల్లా అయిన కదిరి నియోజకవర్గం కటారు పల్లెలో ఉన్న యోగి వేమన జీవ సమాధి వద్ద జరుగుతున్న వేమన జయంతి వేడుకల్లో అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈసందర్భంగా వెంకట శివారెడ్డి కటారు పల్లెలో వేమన జయంతి వేడుకలకు విచ్చేసిన ఏపీ పర్యాటక శాఖ మంత్రి ఆర్ కే రోజా రెడ్డి ని పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు. వేమన జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా జరపడంకు కృషి చేసినందుకు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.అనంతరం ఎమ్మెల్యే సిద్దారెడ్డి, సత్యసాయి జిల్లా వైకాపా అధ్యక్షులు, ఎమ్మెల్యే శంకర నారాయణ లను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక సాంఘిక దురాచారాల నుండి, మత మౌఢ్యాల నుండి, ఆడంబరాల నుండి మనిషిని సంస్కరిద్దామని ప్రయత్నిం చిన ముని మాన్యుడు వేమన అని అన్నారు.సమాజ స్థితిగతుల పట్ల, మూఢాచార మత ఛాందసాలపట్ల మన లోలోపల కుతకుతలాడే భావాలకు, తిరుగుబాటుతనానికి ఓ రూపాన్నిస్తే అదే యోగి వేమన అని, ఆయన మనలోని అపరిచితుడైన తిరుగుబాటు దారుడు. జాతికి నూత్న వ్యక్తిత్వాన్ని ప్రసాదించిన సాధకుడు, బోధకుడు,యోగి,తెలుగు భాషకు ఖండాంతర ఖ్యాతిని ఆర్జించిపెట్టిన సుప్రసిద్ధ కవి అని కొనియాడారు. వీరి వెంటశివ గంగి రెడ్డి,వెంకట రమణారెడ్డి ,శివ శంకర్ రెడ్డి ,నాగిరెడ్డి, జనార్దన్ రెడ్డి,మాధవిలత, తులసి నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

11వ పోలీస్ బెటాలియన్లో ఘనంగా వేమన జయంతి

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న 11వ ఏపీఎస్పీ పటాలములో గురువారం యోగి వేమన జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బెటాలియన్ కమాండెంట్ ఎన్ శ్రీనివాసరావు హాజరయ్యారు. అనంతరం కమాండెం ట్ యోగి వేమన చిత్రపటానికి పూలమాల వేశారు. యోగి వేమన రాసిన కవితలు మరియు పద్యాల గురుంచి సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెం ట్ కే. ప్రభు కుమార్, డీస్పీ, అసిస్టెంట్ కమాండెంట్ కే. వెంకటరెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐ, ఏఆర్ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - మదనపల్లి : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డ సంఘటన గురువారం చౌడేపల్లి మండలంలో జరిగింది. ఘటనపై ఎస్సై రవికుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చౌడేపల్లి మండలం, పుదీపట్ల పంచాయతీ మిట్టూరుకు చెందిన ఎన్ సురేంద్ర 38, అదే ఊరికి చెందిన కిరణ్ కుమార్ 23లు సొంత పనిమీద సురేంద్ర ద్విచక్ర వాహనములు చౌడేపల్లి కి బయలుదేరారు. బైకు మార్గమధ్యంలోని పుదీపట్ల క్రాస్ వద్దకు రాగానే చౌడేపల్లి నుంచి పుంగనూరుకు వెళుతున్న మరో ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి వీరిద్దరూ ప్రయాణిస్తున్న బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు వ్యక్తులను 108 సిబ్బంది చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలిం చారు. పెద్దమ్మ చికిత్సల అనంతరం ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు మెరుగైన వైద్యం కోసం తిరుపతికి వెళ్లాలని సూచించడంతో వెంటనే రుయా ఆస్పత్రికి తరలిం చారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలి పారు.

హజ్ హౌస్ ను ప్రయివేటుకివ్వడం
ముస్లింలను అవమానించడమే..

- మైనార్టీ శాఖా మంత్రి స్థానికుడైన ఓరిగిందేమి లేదు
- వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా హజ్ హౌస్
- 28 కోట్లతో టీడీపీ నిర్మించిన హజ్ హౌస్ నేడు నిరుపయోగం
- జగన్ రెడ్డి ముస్లింల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకో లేదంటే ఇంటికే
- ప్రతిపక్ష ప్రజా సంఘ ప్రతినిధులు హెచ్చరిక

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: షాహీ దర్బార్ లోని బ్యాంక్వెట్ హాల్లో

ఈరోజు ప్రతిపక్ష పార్టీల నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు కడప హజ్ హౌస్ గురించి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో ఎంతో పవిత్రంగా భావించి 28 కోట్ల రూపాయలతో కట్టిన హజ్ హౌస్ నేడు వైసీపీ ప్రభుత్వ పాలనలో సంఘ విద్రోహ చర్యలకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చి ముస్లింల మనోభావాలను దెబ్బతీ స్తోందని తీవ్రంగా విమర్శించారు. అంతేగాక హజ్ హౌస్ ను ప్రయి వేటు వారికి ఇవ్వడానికి వైసీపీ ప్రభుత్వం అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తోంది. దీనిని సమావేశంలో పాల్గొన్న నేతలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించడం జరిగింది. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే అన్నే ప్రతిపక్షాల నేతలతో, ప్రజా సంఘాల నేతలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కడప నగరానికి చెందిన రాష్ట్ర మైనారిటీ శాఖా మంత్రి అంజాద్ బాష ఉన్నప్పటికీ ముస్లింలకు ఏమి ప్రయోజనం లేదు. స్వప్రయోజనలే లక్ష్యంగా.. ఉత్సవ విగ్రహంలా ఉన్నాడే తప్ప మైనారిటీల సంక్షేమానికి కృషి చేసింది గుండు సున్న రాయలసీమ నడిబొడ్డున కడప ఉన్నందున ఇక్కడ హజ్ హౌస్ నిర్మాణం చేపడితే ముస్లింలకు ఉపయోగపడుతుందనే సదుద్దేశంతో ఆనాడు టీడీపీ ప్రభుత్వం కడపలో హజ్ హౌస్ నిర్మాణాన్నీ మహత్కార్యంలా చేపట్టి పూర్తి చేస్తే నేడు వైసీపీ ప్రభుత్వం దాన్ని బీడుగా వదిలేసి.. ముస్లింలకు ఉపయోగపడకుండా మోకాలొడ్డుతోందని మండిపడ్డారు.ఇప్పటికైనా మించిపోయింది లేదు హజ్ హౌస్ ను ఉపయోగంలోకి తెచ్చి, కడప నగరంలోనే ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషన్ ను, ముస్లిం కమీషన్ ను, ఉర్దూ అకాడమీ నిర్మించి ముస్లింల పట్ల మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని లేదంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో వివిధ ప్రతిపక్ష మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గెస్ట్‌హౌస్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- పనుల నాణ్యతలో రాజీ పడరాదు
- ఆకస్మికంగా గెస్ట్ హౌస్ పనులను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి సాయి ఇన్‌స్టిట్యూట్ ఎదురుగా నిర్మిస్తున్న గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న భవనం మొత్తం కలియతిరిగి లోపల, వెలుపల జరుగుతున్న పనులను, రహదారి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గెస్ట్ హౌస్ నిర్మాణ పనులలో రాజీ పడరాదని అధికారులకు సూచించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి... త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గెస్ట్ హౌస్ వరకు జరుగుతున్న రహదారి పనులు పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. అనంతరం వివిధ అంశాలలో అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంబాబు, రాయచోటి తాసిల్దార్ రవిశంకర్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

విద్యుత్ స్మార్ట్ మీటర్ల వల్ల ఉపయోగం శూన్యం - బత్యాల

విశాలాంధ్ర-రాజంపేట :విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన దుర్మార్గమని స్మార్ట్ మీటర్ల ద్వారా ఉపయోగం శూన్యమని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగలరాయుడు తెలిపారు. గురువా రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బత్యాల మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. స్మార్ట్ మీటర్ల వలన వినియోగదారులకు ఒక్క లాభం రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తే తాము వంద నష్టాలను చూపిస్తామని తెలియజేశారు. స్మార్ట్ మీటర్ల ఆలోచన తయారీదారుల లబ్ది కోసమేనని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ కమిషన్ 19 నుంచి 21వ తేదీ వరకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు సంబంధించి వినతులకు అవకాశం కల్పించిందని.. అమలు పరచడం, వినతులు తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఒక కోటి 90 లక్షల మంది మీటర్లు వినియోగిస్తున్నారని, గృహాలు, పరిశ్రమలు, మోటార్లు మరియు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయనున్నారని., దీనివలన 1500 కోట్ల రైతులు, ప్రజల మీద భారం పడుతుందని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లను తయారు చేసే కంపెనీల నుంచి కోట్ల రూపాయల కమిషన్లు దండుకునేందుకే ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఈ మీటర్ల పథకాన్ని తెరపైకి తీసుకొచ్చారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును టిడిపి పూర్తిగా వ్యతిరేకిస్తోందని., నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే ప్రజలు, రైతులతో కలిసి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సుబ్బ నరసయ్య నాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, మైనారిటీ నాయకులు అబూబకర్, కార్యకర్తలు, పదాది కారులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ధ్యేయం అని జమ్మల మడుగు శాసనసభ్యులు డా. మూలే సుధీర్ రెడ్డి అన్నారు.గురువారం ఉదయం మండల పరిధిలోని దొమ్మర నంద్యాల గ్రామంలో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భరోసా, రబీ, ఖరీఫ్ లకు పంట నష్టపరిహారం చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకున్నా రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్ కే చెందుతుందని అన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ఎవరికైనా అర్హులైన వారికి పథకాలు అందుకుంటే సంబంధించిన సచివాలయలలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నవరత్నాలు పథకం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలనీ, ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ రామచంద్రారెడ్డి, నేతలు చేరెడ్డి చెన్నకేశవ రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ మహేశ్వర రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,యర్రబోలు భాస్కర్ రెడ్డి,వినయ్ కుమార్ రెడ్డి, శివరామిరెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్య వెలుగు రేఖ యోగి వేమన: డీఈవో



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జీవిత సత్యాలను, మానవతా విలువలను పామరుడి నుండి మహా పండితుల వరకు అందరికీ అర్థం అయ్యేలా సరళంగా, స్పష్టంగా పద్యాలు రచించిన వేమన తెలుగు సాహిత్యానికి వెలుగు రేఖ అని అన్నమయ్య జిల్లా డీఈఓ ఎద్దుల రాఘవరెడ్డి అన్నారు. గురువారం ఉదయం తన కార్యాలయంలో యోగివేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన గొప్పదనాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ యోగివేమన జయంతిని రాష్ట్ర వేడుకగా ప్రతి సంవత్సరం జనవరి 19న అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం వలన ఆ మహాకవికి సముచిత గౌరవం లభించిందన్నారు. భాషలో, భావంలో ప్రజలకు సాహిత్యాన్ని చేరువ చేసిన ఘనత వేమనదేనన్నారు. కులాన్ని నిరసించడమే కాకుండా సమాజంలోని అన్ని అసమానతలు పోయి మనుషులు మానవీయంగా ఎదగాలని వేమన కోరుకోవడం జరిగిందన్నారు. అంతేకాక ఆయన దుష్ట సంప్రదాయాలను, మూఢాచారాలను, విగ్రహారాధనలను, మత మౌఢ్యాలను, స్త్రీలకు జరుగుతున్న అన్యాయాలతోపాటు సమాజానికి హాని కలిగించే అన్నింటినీ ఆటవెలదులనే ఈటెలతో సూటిగా, ఘాటుగా విమర్శించి ప్రజలను ఉత్తేజితులను చేశారన్నారు. "విశ్వదాభిరామ.. వినుర వేమ" అనే మాట వినని తెలుగువారు ఉండరన్నారు. తెలుగు జాతి ఉన్నంతకాలం వేమన పద్యాలు ప్రజల నాలుకపై నిలిచే ఉంటాయన్నారు. ప్రజా కవి అయిన వేమన పేరుతో దేశంలో ఏర్పాటు అయిన ఏకైక విశ్వవిద్యాలయం "యోగివేమన విశ్వవిద్యాలయం" అని ఆయన తెలిపారు. వేమన పద్యాలు పాశ్చాతా భాషలోకి అనువాదం కావడం ఆయన గొప్ప దనానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర క్రమశిక్షణా సంఘం చైర్మన్ కొండూరు శ్రీనివాసరాజు, సంబేపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నర్సిం హారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్ రావు, నరసింహులు, ఎంఈఓ రమాదేవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పిఎస్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రముఖ ఆడిటర్ పఠాన్ షరీఫ్ ఖాన్ కుమారుడు షాహిద్ ఖాన్ ఏర్పాటు చేసిన పిఎస్ డిస్ట్రిబ్యూటర్స్ ను డిప్యూటీ సీఎం అంజాద్ బాషా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గురువారం నెహ్రూ పార్క్ ఎదురుగా ప్రముఖ జిందాల్ కంపెనీకి చెందిన పివిసి పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ డిస్ట్రిబ్యూటరీ షోరూమ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కాసిం ఖాన్ కుటుంబ సభ్యులకు మంచి పేరు ఉందని, వీరు ఆడిటర్స్ రంగంలోనే కాకుండా వ్యాపార రంగంలో కూడా అడుగుపెట్టడం శుభపరిణామమని తెలిపారు. సీనియర్ ఆడిటర్ లయన్ పఠాన్ ఖాసిం ఖాన్ మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని కోరారు. ఆడిటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షరీఫ్ ఖాన్ మాట్లాడుతూ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ డిస్ట్రిబ్యూటర్స్ తో పాటు గృహ అవసరాలకు విక్రయిస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిందాల్ కంపెనీకి దేశవ్యాప్తంగా మంచి పేరు ఉందని చెప్పారు. కంపెనీ రీజనల్ మేనేజర్ కన్నపీరన్ మాట్లాడుతూ జిందాల్ కంపెనీకి చెందిన డిస్ట్రిబ్యూటర్స్ కడప జిల్లాలో తమకు షరీఫ్ ఖాన్ కుటుంబం దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. పైపులు క్వాలిటీ క్వాంటిటీతో లభిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పటాన్ అక్బర్ ఖాన్, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, మన్సూర్ అలీ ఖాన్, డిస్ట్రిబ్యూటర్ షాహిద్ ఖాన్, ఆడిటర్ తౌహీద్ ఖాన్, వాహీద్ ఖాన్, జీఎస్టీ రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ విజయలక్ష్మి, అనంతపురం డిస్ట్రిబ్యూటర్ రామ శేఖర్ రెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.